بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 5

సంచిక 13

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**26 మార్చి 2020, 01 షహబాన్ 1441, హి.ఖ, 26 అమాన్ 1399, హి.శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

کُلُّ نَفۡسٍ ذَآئِقَۃُ الۡمَوۡتِ ؕ وَاِنَّمَا تُوَفَّوۡنَ اُجُوۡرَکُمۡ یَوۡمَ الۡقِیٰمَۃِ ؕ فَمَنۡ زُحۡزِحَ عَنِ النَّارِ وَاُدۡخِلَ الۡجَنَّۃَ فَقَدۡ فَازَ ؕ وَمَا الۡحَیٰوۃُ الدُّنۡیَاۤ اِلَّا مَتَاعُ الۡغُرُوۡرِ ○

“ ప్రతి జీవి చావును చవి చూడును. ధర్మ నిర్ణయ దినమునే మీకు సంపూర్ణ ప్రతిఫలము నొసంగబడును. కనుక నరకాగ్నితో దూరముంచబడిన వాడు స్వర్గములో ప్రవేశించబడును. నిశ్చయముగా అతడు విజేయుడగును. ఇహలోక జీవితము కేవలము భ్రమ. (ఆలే ఇమ్రాన్: 186).

**ఊహజనికత వలన మానవులను కోతులు, పందుల రూపంలో చూడగల సామర్థ్యంను సూఫీలు కల్గి ఉంటారని నేను సూఫీల ప్రస్తావనలో చదివాను. మొత్తానికి ప్రతి వ్యక్తి తాను ఊహించుకున్న విధముగానే పరివర్తనం చెందుతాడు. కావున దుర్మార్గ స్వభావాలకు కారణమగునట్టి ఆలోచనలు రాకుండా పూర్తిగా చూసుకోవాలి.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### పశ్చాత్తాపమునకు మూడు నిబంధనలు:-

పశ్చాత్తాపము వాస్తవానికి సద్గుణాల సాధనకు ముఖ్య కారకం మరియు తోడ్పడు వస్తువు లాంటిది. మానవున్ని ఇది పరిపూర్ణుడిని చేస్తుంది. అనగా ఏ వ్యక్తి అయినా తన దుర్గుణాలను వీడాలని భావించినచో అతడు స్వచ్ఛమైన మనస్సుతో, సంకల్ప సిద్ధితో పశ్చాత్తాపము చేయడం అనివార్య మవుతుంది. కావున ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, పశ్చాత్తాపమునకు మూడు నిబంధనలు గలవు. ఈ నిబంధనలను పూర్తి చేయకుండా తౌబతున్ననూహ్ అనబడే స్వచ్ఛమైన పశ్చాత్తాపము పొందలేరు.

ఆ మూడు నిబంధనలలో మొదటి నిబంధన ఇలా గలదు. దీనినే అరబి భాషలో ఇఖ్లాహ్ అంటారు. అనగా దుర్మార్గములను ప్రోత్సహించునట్టి దుర్గుణాలను వదిలివేయడం. వాస్తవమేమనగా, ఆలోచనలు అధిక ప్రభావంను చూపుతాయి. ఎందుకనగా ఏ పనినైన ప్రారంభించుటకు ముందు ఒక ఊహాజనిక చిత్రము ఊహించుకోవడం జరుగుతుంది. కావున పశ్చాత్తాపము కొరకు మొదటి నిబంధన దుర్మార్గములను ప్రోత్సహించునట్టి దుర్గుణాలను వదిలి వేయడమే అవుతుంది. ఉదా॥ ఒక వ్యక్తికి ఒక మహిళతో అక్రమ సంబంధము ఉన్నచో అట్టి సంబంధము నుండి పశ్చాత్తాపము చేసుకొనుటకు ముందు ఆ మహిళను అందహీనముగా తప్పక ఊహించుకోవలెను. ఆమే చెడు లక్షణాలన్నింటిని మనస్సులో గుర్తుచేసుకోవాలి. ఇలా ఎందుకు చేయాలనగా, నేను ఇంతకు ముందు తెల్పినట్లుగా ఊహజనిక ప్రభావం చాలా బలంగా ఉంటుంది. ఊహజనికత వలన మానవులను కోతులు, పందుల రూపంలో చూడగల సామర్థ్యంను సూఫీలు కల్గి ఉంటారని నేను సూఫీల ప్రస్తావనలో చదివాను. మొత్తానికి ప్రతి వ్యక్తి తాను ఊహించుకున్న విధముగానే పరివర్తనం చెందుతాడు. కావున దుర్మార్గ స్వభావాలకు కారణమగునట్టి ఆలోచనలు రాకుండా పూర్తిగా చూసుకోవాలి. ఇదే మొదటి నిబంధన.

రెండవ నిబంధన విచారణ: అనగా అవమానమును, సిగ్గును వ్యక్త పర్చడం. మానవునిలో ఉన్నటువంటి వివేకత అతడు ఏదేని చెడు పని తలపెట్టినప్పుడు అది చెడు అని తప్పక హెచ్చరిస్తుంది. కాని దుర్మార్గుడైన మానవుడు దాని హెచ్చరికలను పట్టించుకోడు. అందుకే తప్పుడుపని లేదా పాపపు పని చేసినప్పుడు సిగ్గును వ్యక్త పరుస్తూ అవమానముగా భావించవలెను. ఆపై ఈ ఆనందములన్నియు తాత్కాలికమైనవే అని, కొన్ని రోజులకే పరిమితమైనవని గుర్తుంచుకోవలెను. పైగా ఇలాంటి పనులలో ప్రతి సారి వాటి మాధుర్యంలో తగ్గుదల ఏర్పడుతుంది. చివరికి వృద్ధాప్యంలోకి చేరుకున్న తరువాత శక్తి, సామర్థ్యాలన్ని బలహీనమైనప్పుడు ఆ ప్రాపంచిక అభిరుచులన్నింటిని వీడవలసి ఉంటుంది. ఈ ప్రపంచములోనే వాటిని వీడవలసి వచ్చినచో వాటిని ద్వారా మనం సాధించినది ఏమిటి?. కావున వీటి నుండి పశ్చాత్తాపము చేయువారు అదృష్టవంతులు. వారు మొదట దుర్మార్గములను ప్రోత్సహించు దుర్గుణ ఆలోచనలు వీడనాడుదురు. ఆపై వారిలో నుండి ఇలాంటి మలినము, అపవిత్రత దూరమైనప్పుడు వారు గతంలో చేసిన పాపములు, తప్పిదముల పట్ల విచారంమును వ్యక్తపరుస్తూ, పశ్చాత్తాపము చెందుదురు.

మూడవ నిబంధన గట్టి సంకల్పం: అనగా ఇకపై ఇలాంటి తప్పిదాలను చేయనని తదుపరి కొరకు గట్టి సంకల్పం చేసుకోవడం. ఆపై అతడు తన సంకల్పముపై పటిష్టముగా ఉన్నచో అల్లాహ్ తాలా అతనికి స్వచ్ఛమైన పశ్చాత్తాపమును అనుగ్రహిస్తాడు. చివరికి అతనిలో ఉన్నటువంటి చెడు తత్వాలన్ని అతని నుండి దూరమై సద్గుణాలు, ప్రశంసనీయమైన కార్యక్రమాలు వాటి చోటులో స్థిరపడుతాయి. దీనినే గుణగణాలపై విజయమును సాధించడం అంటారు. ఇందుకు శక్తి సామర్థ్యములను ప్రసాధించడం అల్లాహ్ తాలా ఆధినంలలో గలదు. ఎందుకనగా సర్వ శక్తి సామర్థ్యములన్నింటికి అతడే అధికారి. ఈ విషయమునే ఇలా తెలిపాడు. ఇన్నల్ ఖువ్వత లిల్లాహి జమీఅన్ (బఖ్రహ్: 166)

శక్తి సామర్థ్యములన్నియు అల్లాహ్‌కే చెందును. మానవుడు కేవలం బలహీన సృష్టి, బలహీన స్వభావికుడు. ఖులిఖల్ ఇన్సాను జఈఫా (నిసా: 29) అందుకు వాస్తవం. కావున దేవుని నుండి శక్తి సామర్థ్యములను పొందడం కొరకు పై మూడు నిబంధనలను పూర్తి స్థాయిలో, నిర్లక్ష్యంను, అలసత్వంను వీడి, ఎల్లప్పుడు ఏమరుపాటుగా ఉంటూ అల్లాహ్ తాలాతో దుఆ చేయవలెను. ఫలితముగా అల్లాహ్ తాలా గుణగణాలను పరివర్తనం చేయును.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 119-121, ప్రచురణ ఖాదియాన్ 2018)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

నేడు నేను ప్రస్తావించనున్న అనుచరులలో మొదటి పేరు హజ్రత్ ఖాలిద్ బిన్ ఖైస్ గారిది. వీరు ఖజ్‌రజ్‌కు చెందిన బనూ బయాజ తెగకు చెందినవారు. వీరి తండ్రిగారి పేరు ఖైస్ బిన్ మాలిక్. వీరి తల్లి పేరు సల్మా బిన్త్ హారిస. వీరి భార్య పేరు ఉమ్మే రబిఅ కాగా వీరికి అబ్దుర్రహ్మాన్ అనే ఒక కుమారుడు ఉన్నాడు. ఇబ్నే ఇస్‌హాఖ్ ప్రకారముగా వీరు రెండవ బైఅత్ అఖ్బా కార్యక్రమములో 70 మంది అనుచరులతో కలసి పాల్గొనిరి. హజ్రత్ ఖాలిద్ (రజి) బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో పాల్గొన్నారు.

ప్రస్తావించనున్న రెండవ అనుచరుని పేరు హజ్రత్ హారిస్ బిన్ ఖజ్‌మా గారిది. వీరు అన్సార్‌కు చెందినవారు. వీరిని అబూ బిషర్ అని కూడ పిలుచుకొందురు. వీరు అన్సార్ వర్గపు ఖజ్‌రుజ్ తెగకు చెందినవారు. బనూ అబ్దుల్‌శంష్ వర్గీయులకు మిత్రపక్షం వారు. హజ్రత్ హారిస్ బిన్ ఖజమా బదర్ మరియు ఉహద్, ఖందఖ్‌లతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హారిస బిన్ ఖజామా మరియు హజ్రత్ అయాస్ బిన్ బుఖైర్‌ల మధ్య సోధర బాంధవ్యమును నెలకొల్పిరి.

హజ్రత్ హారిస బిన్ నుఉమాన్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపం నుండి వెళ్ళుచుండిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద జిబ్రాహీల్ కూర్చొని యుండిరి. హుజూర్ (స) జిబ్రాహీల్‌తో మెల్ల మెల్లగా ముచ్చటించు చుండిరి. హారిస (రజి) హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సలాంలు తెలుపలేదు. అందుకు అతడు ఎందుకు సలాంలు తెలుపలేదు? అని జిబ్రాహీల్ అలైహిస్సలాం ప్రశ్నించెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హారిస(రజి)ను నీ నావద్ద నుండి వెళ్ళుచున్నప్పుడు ఎందుకు సలాం చేయలేదు? అని అడిగిరి. అప్పుడు వారు (రజి) నేను మీ వద్ద ఒక వ్యక్తి కూర్చొని ఉండడంను చూశాను. మీరు వారితో చాలా మెల్లమెల్లగా మాట్లాడుచుండిరి. మీ సంభాషణలలో ఆటంకం కల్గించకూడదని నేను భావించాను.

ప్రస్తావించబడుచున్న మరొక అనుచరులు హజ్రత్ బషీర్ బిన్ సఅద్ గారు. వీరిని అబూ నుఉమాన్ అని కూడ పిలిచెదరు. వీరి తండ్రి గారి పేరు సఅద్ బిన్ సఅలబ, వీరు హజ్రత్ సిమాక్ బిన్ సఅదకు సోదరులు. వీరు ఖజ్‌రజ్ తెగకు చెందినవారు.

ఖందఖ్ యుద్ధ సమయంను గూర్చి మరొక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ బషీర్ బిన్ సఅద్ (ఈ అనుచరుని ప్రస్తావనయే కొనసాగు చున్నది) కుమార్తె ఈ విధముగా తెల్పుచున్నది. నా తల్లి అమ్రూ బిన్త్ రవాఅ నా బట్టలలో కొన్ని ఖర్జూరములు వేసి, ఇవి మీ తండ్రిగారికి మరియు మామ గారికి ఇచ్చి ఇవే మీ కొరకు ఉదయపు భోజనమని తెల్పి రమ్మని కోరిరి. వారి (రజి) కుమార్తె మరల ఇట్లనిరి. నేను ఆ ఖర్జూరములను తీసుకొని బయలు దేరినాను.

హిజ్రి 7వ సంవత్సరము జుల్ ఖాయిద మాసంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉమ్రా చెల్లించుటకు మక్కా బయలు దేరినారు. అంతకు ముందు " గత సంవత్సరము హుదేబియాకు వచ్చిన వారందరు నా వెంట రావలెను " అని ప్రకటన కూడ చేసిరి. కావున ఖైబర్ యుద్ధంలో వీరమరణం పొందినవారు, లేదా యుద్ధంలో గాయపడి తరువాత కాలంలో మరణించినవారు తప్ప హుదేబియాలో పాల్గొన మిగిలిన వారందరు హుజూర్ (స) వెంట బయలు దేరినారు.

నబీయేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం హుదేబియా నిబంధన ప్రకారమే ఆయుధ రహితముగానే మక్కా ప్రవేశించుదురనే నమ్మకాన్ని వారు (రజి) ఖురైష్ రాయబారులకు కల్పించిరి. ఫలితముగా వారు సంతృప్తిని వ్యక్తపర్చిరి. ఆ క్రమంలోనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి 60మైళ్ళ దూరంలో ఉన్నటువంటి ఉజుజ్ ప్రాంతానికి చేరుకోగానే ఆయుధాలన్నింటిని అక్కడే భద్రపర్చిరి.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ.14 ఫిబ్రవరి 2020 ( 14 తబ్లీఘ్ 1399 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతుహు లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నేడు నేను ప్రస్తావించనున్న అనుచరులలో మొదటి పేరు హజ్రత్ ఖాలిద్ బిన్ ఖైస్ గారిది. వీరు ఖజ్‌రజ్‌కు చెందిన బనూ బయాజ తెగకు చెందినవారు. వీరి తండ్రిగారి పేరు ఖైస్ బిన్ మాలిక్. వీరి తల్లి పేరు సల్మా బిన్త్ హారిస. వీరి భార్య పేరు ఉమ్మే రబిఅ కాగా వీరికి అబ్దుర్రహ్మాన్ అనే ఒక కుమారుడు ఉన్నాడు. ఇబ్నే ఇస్‌హాఖ్ ప్రకారముగా వీరు రెండవ బైఅత్ అఖ్బా కార్యక్రమములో 70 మంది అనుచరులతో కలసి పాల్గొనిరి. హజ్రత్ ఖాలిద్ (రజి) బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో పాల్గొన్నారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 449-450, ఖాలిద్ బిన్ ఖైస్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

ప్రస్తావించనున్న రెండవ అనుచరుని పేరు హజ్రత్ హారిస్ బిన్ ఖజ్‌మా గారిది. వీరు అన్సార్‌కు చెందినవారు. వీరిని అబూ బిషర్ అని కూడ పిలుచుకొందురు. వీరు అన్సార్ వర్గపు ఖజ్‌రుజ్ తెగకు చెందినవారు. బనూ అబ్దుల్‌శంష్ వర్గీయులకు మిత్రపక్షం వారు. హజ్రత్ హారిస్ బిన్ ఖజమా బదర్ మరియు ఉహద్, ఖందఖ్‌లతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హారిస బిన్ ఖజామా మరియు హజ్రత్ అయాస్ బిన్ బుఖైర్‌ల మధ్య సోధర బాంధవ్యమును నెలకొల్పిరి. చరిత్రలో ఒక సంఘటనను ఈ విధముగా బధ్రపర్చుడం జరిగింది. తబూక్ యుద్ధ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటె తప్పిపోయినప్పుడు కొందరు దాంబికులు వారి ఒంటెను గూర్చియే వారికి సరిగా తెలియదు, అలాంటప్పుడు ఆకాశ వాణులను గూర్చి వారికి ఎలా తెలుస్తుందని ఆరోపణలు చేయగా, ఈ విషయం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలియగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ నాకు తెలిపిన విషయాలను గూర్చియే నాకు అవగాహన గలదని సమాధానమిచ్చిరి. ఆపై నా ఒంటె ఎక్కడ ఉన్నదో కూడ అల్లాహ్‌తాలా నాకు తెల్పినాడని, అది ఫలాన లోయలో ఉన్నదని అటువైపు సంజ్ఞ చేసిరి. ఈ విషయంను గూర్చి గతంలో ఒక అనుచరుని ప్రస్తావనలో కూడ ప్రస్తావించడం జరిగింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచన మేరకు ఆ ఒంటెను తీసుకవచ్చిన వారిలో హజ్రత్ హారిస్ బిన్ ఖజామా కూడ ఉండిరి. వీరు హిజ్రి 40వ సంవత్సరములో హజ్రత్ అలీ ఖిలాఫత్ కాలంలో 67 సంవత్సరాల వయస్సులో మదీనాలో మృతి చెందినారు. (ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 602-603, అల్ హారిస్ బిన్ ఖజామా (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003) ( అసాబ సంపుటి 1, పుట 666, అల్ హారిస్ బిన్ ఖజ్‌రజ్(రజి)

ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1995)

ప్రస్తావించబడుచున్న మరో అనుచరుని పేరు హజ్రత్ ఖునైస్ బిన్ ఉజాఫా గారిది. వీరిని అబూ ఉజాఫా అని కూడ పిలుచుకుంటారు. హజ్రత్ ఖునైస్ గారి తల్లి పేరు జయీఫా బిన్త్ హిజ్‌యమ్. వీరు బనీ సహీమ్ బిన్ అమ్రూ తెగకు చెందినవారు. ఇది కూడ ఒక తెగ పేరు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దారే అర్ఖమ్‌ను ఏర్పాటు చేయుటకు ముందే వీరు ఇస్లాంను స్వీకరించారు. హజ్రత్ ఖునైస్ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హుజాఫాకు సోదరులు. హజ్రత్ ఖునైస్‌ను రెండవ సారి ఎబిసీనియా వైపు ప్రస్థానం చేసిన ముసల్మానులలో ఒకరిగా చెప్పుకుంటారు. హజ్రత్ ఖునైస్ (రజి) మొదట ప్రస్థానం చేసినవారిలో కూడ ఉన్నారు. హజ్రత్ ఖునైస్ (రజి) మదీనా ప్రస్థానం చేసినప్పుడు హజ్రత్ రిఫాఅ బిన్ అబ్దుల్ మున్జిర్ గృహములో బస చేసిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఖునైస్ (రజి) మరియు అబూ అబస్ బిన్ జబర్ (రజి)ల మధ్య సోధర బాంధవ్యమును నెలకొల్పినారు. హజ్రత్ ఖునైస్ (రజి) బదర్ యుద్ధములో పాల్గొన్నారు. ఉమ్ముల్ మోమినీన్ హజ్రత్ హఫ్సా (రజి) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను వివాహం చేసుకొనక ముందు హజ్రత్ ఖునైస్ (రజి) వివాహ బంధంలో ఉండిరి. అనగా వారి ఇరువురికి విహాహం జరిగింది. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 300, ఖునైస్ బిన్ ముజాఫా (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990) (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 188, ఖునైస్ బిన్ హుజాఫా (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003)

సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఈ అంశంను గూర్చి ఈ విధముగా విపులీకరించి లిఖించబడింది. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) గారికి హఫ్సా పేరుగల ఒక కుమార్తే ఉండెను. వీరి వివాహం ఒక వినమ్రత గల అనుచరుడైన హజ్రత్ ఖునైస్ బిన్ హుజాఫా గారితో జరిగినది. ఈ అనుచరుడు బదర్ యుద్ధంలో పాల్గొనిరి. కాని బదర్ నుండి వీరు మదీనాకు తిరిగి వచ్చిన తరువాత అకస్మాత్తుగా అనారోగ్యమునకు గురి అయినారు. ఆ అనారోగ్యము నుండి స్వస్థత పొందకముందే వారు మృతి చెందినారు. హజ్రత్ ఉమర్ (రజి)కు తన కుమార్తే హఫ్సాకు మరల వివాహం చేయాలనే ఆందోళన పెరుగసాగెను. అప్పటికి హజ్రత్ హఫ్సా (రజి) కేవలం 20 సంవత్సరాలకు మాత్రమే పైబడి యుండిరి. కొన్ని రోజుల తరువాత హజ్రత్ ఉమర్ (రజి) హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి)ను కలసి ఎంతో నిరాడంబరముగా మా కుమార్తే హఫ్సా వితంతువుగా ఉన్నది. ఒకవేళ నీకు ఇష్టమైనచో వివాహం చేసుకొనుమని విన్నవించుకోవడం జరిగింది. కాని హజ్రత్ ఉస్మాన్ ఆ విషయంను దాటవేసిరి. ఆ తరువాత హజ్రత్ ఉమర్ (రజి) హజ్రత్ అబూబకర్ (రజి)ను కలసి వివాహ ప్రస్తావన చేస్తూ, తన కుమార్తేను వివాహమాడమని విన్నవించుకోగా వారు మౌనంను పాటించిరి. ఎలాంటి బదులు ఇవ్వకుండిరి. అందుకు హజ్రత్ ఉమర్ (రజి)కు చాలా చింతన కల్గింది, బాధ వేసింది. వారు ఈ దు:ఖముతోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని జరిగినదంతయు వివరించి చెప్పిరి. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ ఉమర్! నీవు బాధపడకుము. ఒకవేళ అల్లాహ్ కోరుకున్నచో హఫ్సాకు హజ్రత్ ఉస్మాన్ (రజి) మరియు అబూబకర్(రజి) కన్న మంచి వరుడు భర్తగా లభించును. అదే విధముగా హజ్రత్ ఉస్మాన్ (రజి)కు హజ్రత్ హాఫ్సా(రజి)కన్న మంచి వదువు భార్యగా లభించును అని ధైర్యము నిచ్చిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పుటకు గల కారణమేమనగా, హుజూర్ (స) హజ్రత్ హఫ్సాను వివాహం చేసుకోవాలని, మరియు తమ కుమార్తే హజ్రత్ ఉమ్మే కల్సూమ్‌ను హజ్రత్ ఉస్మాన్ (రజి)కు ఇచ్చి వివాహం చేయాలని నిచ్చయించుకొనిరి. ఈ విషయమును గూర్చి హజ్రత్ అబూబకర్ (రజి) మరియు హజ్రత్ ఉస్మాన్ (రజి)లకు కూడ తెలియును. వారిరువురికి కూడ తెలుపడం జరిగింది. అందుకే వారిరువురు హజ్రత్ ఉమర్ (రజి) విన్నపంను దాటివేసిరి. కొంత కాలం తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ కుమార్తే ఉమ్మే కుల్సూమ్ వివాహం హజ్రత్ ఉస్మాన్ (రజి) గారితో జరిపించినారు. ఆ తరువాత హజ్రత్ హఫ్సాను వివాహం చేసుకొను విషయంను హజ్రత్ ఉమర్ (రజి)కు తెలియపర్చిరి. ఇంతకు మించి హజ్రత్ ఉమర్ (రజి)కు ఏమి కావాలి?. అందుకే వెంటనే సంతోషంతో ఈ వివాహానికి అంగీకారమును తెల్పిరి. హిజ్రి 3వ సంవత్సరము షఅ్‌బాన్ మాసంలో హజ్రత్ హఫ్సా(రజి) వివాహం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో జరిగింది. ఫలితముగా వారు ప్రవక్త సతీమణులలో చేరినారు.

ఈ వివాహం జరిగిన తరువాత హజ్రత్ అబూబకర్ (రజి) హజ్రత్ ఉమర్(రజి)తో " నా ప్రవర్తన వలన బహుశా నీ మనస్సుకు చాలా గాయపడి యుండవచ్చును. మనస్సులో ఆవేదన కల్గి యుండవచ్చు. దు:ఖము కూడ వచ్చి యుండవచ్చును. వాస్తవమేమనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హఫ్సాను వివాహం చేసుకోవాలని నిశ్చయించుకున్న విషయం మాకు తెల్పినారు. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి లేకుండా వారి నిశ్చయమును బయట పెట్టడం సబబు కాదు, కావున మేము మౌనం పాటించాము. ఒకవేళ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా నిశ్చయించుకోలేక పోయినచో ఎంతో సంతోషంతో మేము హఫ్సాను వివాహం చేసుకునేవారము" అని వాస్తవాన్ని తెలియపర్చిరి.

హజ్రత్ హఫ్సా (రజి) ప్రత్యేకత ఏమిటనగా, వీరు హజ్రత్ ఉమర్ (రజి) గారి కుమార్తే. హజ్రత్ అబూబకర్ (రజి) తరువాత అనుచరులందరిలో ఉన్నత స్థాయిని కల్గినవారు. పైగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నియామకులలో వీరు కూడ ఒకరు. అందుకే పరస్పర సంబంధాలను మిక్కిలి పటిష్టం చేసుకొనుటకై, హజ్రత్ ఖునైస్ బిన్ హుజాఫా మరణం వలన హజ్రత్ ఉమర్ (రజి)కు మరియు హజ్రత్ హఫ్సా (రజి)కు కల్గిన బాధల నుండి ఉపశమనం కల్పించుటకు హజ్రత్ హఫ్సాను వివాహం చేసుకోవాలని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిర్ణయించుకొనిరి. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 477-478, మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ)

మరొక కథనము ప్రకారం హజ్రత్ ఖునైస్ బిన్ హుజాఫా (రజి) ఉహద్ యుద్ధంలో గాయపడిరి. ఆ గాయాల వలనే కొంత కాలం తరువాత వారు (రజి) మదీనాలో మృతి చెందినారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి జనాజ నమాజ్‌ను చదువించి, జన్నతుల్ బఖీలో హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్ఊన్ (రజి) ప్రక్కన సమాధి చేసిరి. (అల్ ఇస్తియాబ్ సంపుటి 2, పుట 452, ఖునైస్ బిన్ హుజైఫా (రజి) ప్రచురణ దారుల్ జీల్ బెహ్రూత్ 1992), (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 300, ఖునైస్ బిన్ హుజైఫా (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

ప్రస్తావించబడుచున్న మరొక అనుచరుని పేరు హజ్రత్ హారిస బిన్ నుహ్‌మాన్ (రజి). వీరిని అబూ అబ్దుల్లాహ్ అని కూడ పిలుచుకుంటారు. హజ్రత్ హారిస బిన్ నుహ్‌మాన్ (రజి) అన్సార్‌కు చెందిన అనుచరులలో ఒకరు. వీరు ఖజ్‌రుజ్‌కు చెందిన బనూ నజ్జార్‌తెగకు చెందిన వారు. వీరు బదర్, ఉహద్, ఖందఖ్‌లతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. వీరు ప్రముఖులైన అనుచరులలో లెక్కింపబడేవారు. హజ్రత్ హారిస (రజి) తల్లిగారి పేరు జఅద బిన్త్ ఉబైదహ్, హజ్రత్ హారిస బిన్ నూహ్‌మాన్ (రజి)కు అబ్దుల్లాహ్, అబ్దుర్రహ్మాన్, సౌదఅ, ఉమ్రాఅ మరియు ఉమ్మే హిష్షామ్ అనె కుమారులు, కుమార్తేలు గలరు. ఈ పిల్లలందరు ఉమ్మే ఖాలిదా ద్వారా జన్మించారు. వీరే గాకా వీరికి బనూ అబ్దుల్లాహ్ బిన్ ఘత్ఫాన్ తెగకు చెందిన భార్యతో ఉమ్మే కుల్సూమ్, మరియు జుందూ తెగకు చెందిన భార్య ద్వారా అమతుల్లాహ్ అనే కుమార్తేలు కూడ గలరు.

మరొక కథనములో ఇలా గలదు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఒకసారి హజ్రత్ హారిస బిన్ నుహ్‌మాన్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపం నుండి వెళ్ళుచుండిరి. హుజూర్ (స) సన్నిధిలో జిబ్రాహీల్ (అ) కూర్చొని యుండిరి. మరొక కథనము కూడ గలదు. అది చాలా సంక్షిప్తముగా యున్నది. అందులో ఇలా గలదు. వారు (రజి) అక్కడి నుండి వెళ్ళుచుండిరి. వెళ్ళుచూ, వెళ్ళుచూ అస్సలాము అలైకుం అని తెలిపెను. అందుకు జిబ్రాహీల్ (అ) వ అలైకుం అస్సలాం అని సమాధానమిచ్చిరి. కాని ఇక్కడ పేర్కొనబడుచున్న వివరణాత్మక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అబ్నే అబ్బాస్ ఈ విధముగా ఉల్లేఖించారు. హజ్రత్ హారిస బిన్ నుఉ

మాన్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపం నుండి వెళ్ళుచుండిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద జిబ్రాహీల్ కూర్చొని యుండిరి. హుజూర్ (స) జిబ్రాహీల్‌తో మెల్ల మెల్లగా ముచ్చటించు చుండిరి. హారిస (రజి) హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సలాంలు తెలుపలేదు. అందుకు అతడు ఎందుకు సలాంలు తెలుపలేదు? అని జిబ్రాహీల్ అలైహిస్సలాం ప్రశ్నించెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హారిస(రజి)ను నీ నావద్ద నుండి వెళ్ళుచున్నప్పుడు ఎందుకు సలాం చేయలేదు? అని అడిగిరి. అప్పుడు వారు (రజి) నేను మీ వద్ద ఒక వ్యక్తి కూర్చొని ఉండడను చూశాను. మీరు వారితో చాలా మెల్లమెల్లగా మాట్లాడుచుండిరి. మీ సంభాషణలలో ఆటంకం కల్గించకూడదని నేను భావించాను. అనగా సలాం చేసి మీ శ్రద్ధను మళ్ళించాలని నేను భావించలేదు. అందుకు మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి(రజి)తో నీవు నిజముగా నా వద్ద కూర్చొనియున్న వ్యక్తిని చూశావా? అని అడిగిరి. అందుకు వారు (రజి) అవును. నేను చూశానని సమాధానమిచ్చిరి. అప్పుడు హుజూర్ (స) ఇట్లనిరి. అతడు జిబ్రాహీల్ అలైహిస్సలాం, ఒకవేళ అతడు సలాం చేసినచో నేను అతని సలాంకు తప్పకుండా సమాధానమిచ్చే వాడినని కూడ తెల్పినట్లు తెలిపెను. మరల జిబ్రాహీల్ నీ గూర్చి ఇట్లనిరి. ఇతడు 80 మందిలో ఒకరు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇట్లనిరి. 80 మందిలో ఒకరు అనగా అర్థమేమిటని నేను జిబ్రాహీల్‌ను అడిగి తెలుసుకొనగా, హునైన్ యుద్ధంలో మీతో పాటు స్థిరముగా యుండి పోరాడిన 80 మందిలో వీరు ఒకరు అని సమాధానమిచ్చిరి. స్వర్గంలో వీరి సంపద, వీరి వారసుల సంపదకు అల్లాహ్ బాధ్యత తీసుకొని యున్నాడు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా హారిస(రజి)కు అన్ని వివరించినారు.

హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి(రజి) చాలా గౌరవించేవారు, అభిమానించేవారు. వీరిని గూర్చి మరొక కథనము కూడ గలదు. హజ్రత్ ఆయిషా (రజి) ఇలా ఉల్లేఖించిరి. వీరు (రజి) తమ తల్లిపట్ల చాలా ఉత్తమముగా వ్యవహరించేవారు. ఇలాంటి సత్కార్యములు మీరందరు చేయాలని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిరి.

హజ్రత్ హారిస బిన్ నూఉమాన్ (రజి) వృద్ధాప్యంలో అంధులైనారు. వారి చూపు మందగించినది. కన్నులు మూసుకపోయేవి. అందుకు వారు తమ గదిలో నమాజ్ సల్పు ప్రదేశం నుండి ఇంటి ద్వారము వరకు ఒక త్రాడును కట్టుకొనిరి. ఆపై తమ సమీపంలో ఒక బుట్టలో ఖర్జూర పండ్లు నిలువ చేసుకునేవారు. ఎప్పుడైన ఎవరైన నిస్సహాయులు వచ్చి, యాచించు వారు వచ్చి సలాం చేసినచో లేదా మర్యాద పూర్వకముగా ఎవరైన పలుకరించుటకు వచ్చినచో వారు నిస్సహాయులని భావించినచో వారు ఆ త్రాడు సహాయంతో తన నమాజ్ ప్రాంతం నుండి తలుపు వద్దకు వెళ్ళి వారికి ఖర్జూర పండ్లు ఇచ్చేవారు. వారి (రజి) కుటుంబ సభ్యులు వారి (రజి)తో మీకు సరిగా కనిపించదు, మీరెందుకు ఇబ్బంది పడుతారు, మీ వైపు నుండి మేము ఈ సేవ చేయుదుము కదా!, మేము చేస్తాము అని విన్నవించుకోగా, నిస్సహాయులకు సహాయం చేసినచో దుర్మరణం చెందరని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నానని సమాధానమిచ్చేవారు. మరొక కథనము ప్రకారం మదీనాలో హజ్రత్ హారిస బిన్ నుఉమాన్ గృహము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహాలకు సమీపంలో ఉన్నట్లు పేర్కొనడం జరిగింది. చాలా ఇండ్లు ఉన్నాయి, ఆస్థికూడ చాలా అధికముగానే ఉన్నది. అవసరం వచ్చిన ప్రతిసారి హజ్రత్ హారిస (రజి) తమ గృహాలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో సమర్పించేవారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 371-372, హారిస బిన్ నుఉమాన్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990), (ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 655-656 హారిస బిన్ నుఉమాన్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003). అనగా పూర్తిగా లేదా వివాహ సమయంలో, ఇతర అవసరాల పరంగా, అతిథులు బస చేయుటకు కావలసిన సమయంలో ఇచ్చేవారు, లేదా పూర్తిగా అంకితం చేసేవారు.

హజ్రత్ అలీ రజియల్లాహు అనుహు వివాహం హజ్రత్ ఫాతిమా రజియల్లాహ్ అనుహాతో నిశ్చయించినప్పుడు నీ కోసం ఒక ప్రత్యేకమైన గృహమును ఏర్పాటు చేసుకొనుమని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ (రజి)కు సూచించిరి. ఫలితముగా హజ్రత్ అలీ (రజి) ఒక ఇంటిని అద్దెకు తీసుకొని, హజ్రత్ ఫాతిమా (రజి)ను వివాహం చేసుకొని తీసుకవెళ్ళిరి. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఫాతిమా (రజి)తో మీరు నాకు సమీపంలో నివాసముండ గలరని, మా సమీపంలో ఇంటిని అద్దెకు తీసుకొమ్మని సూచించగా, హజ్రత్ ఫాతిమా (రజి) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మీరు హారిస బిన్ నుఉమాన్‌ను వారి నివాసమును మరో గృహమునకు మార్చుకొని ప్రస్తుతం వారు నివాసముంటున్న గృహాన్ని మా కొరకు ఇవ్వమని తెలుపండి అని వేడుకొనిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం "హారిస మనకోసం ఎన్నో సార్లు తన నివాసంను మార్చుకున్నారు, మన గృహానికి సమీపంలోఉన్న వారి గృహాలను మనకు అప్పగించి యున్నారు, కావున మరల నేను వారిని మరో చోటుకు నివాసం మార్చుకొమ్మని సూచించుటకు నాకు మోహమాటం వేయుచున్నది" అని సమాధానమిచ్చిరి. కాని ఈ విషయము తెలుసుకున్న హారిస(రజి) వెంటనే తమ గృహమును ఖాళి చేసి మరొకచోటుకు మకాం మార్చిరి. ఆ తరువాత నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని ఇట్లు వేడుకొనిరి. ఓ రసూలుల్లాహ్! మీరు హజ్రత్ ఫాతిమా(రజి) తమ సమీపంనకు మకాం మార్చమని కోరినట్లు నాకు తెలిసినది. కావున ఇది నా గృహము, బనూ నజ్జార్ గృహసముదాయాలకు చెందిన వాటిలో చాలా సమీపమైన గృహము ఇది. నేను నా సంపద అల్లాహ్ మరియు అతని ప్రవక్తకు ఎల్లప్పుడు అంకితమే. ఓ రసూలుల్లాహ్! మీరు ఆశించిన ఏ సంపదనైన నా నుండి మీరు పొందవచ్చును. మీరు నా కోసం విడిచి పెట్టిన సంపదయే నాకు అత్యంత ప్రీతికరమైనదగునని విన్నవించుకొనిరి. అప్పుడు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నీవు నిజాన్ని తెల్పినావని హజ్రత్ హారస (రజి) ని కొనియాడుచూ, అల్లాహ్ తాలా నీపై శుభములు కురిపించును గాకా! అని ఆశిర్వదించిరి. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఫాతిమా (రజి)ను హజ్రత్ హారస (రజి) గృహమునకు మకాంను మార్పించినారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 8, పుట 18-19 ఫాతిమా(రజి) బిన్తె రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

ఈ విషయమును గూర్చి కొంత వివరణను హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం. ఏ (రజి) సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ విధముగా ప్రస్తావించి నారు. హజ్రత్ అలీ (రజి) వివాహంనకు ముందు వరకు బహుశా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహాలలో ఏదోఒక గదిలో నివాసం ఉండేవారు. కాని వివాహం తరువాత భార్యభర్తలు వైవాహిక జీవనంను కొనసాగించుటకు వారికి ఒక ప్రత్యేక గృహము అవసరముండును. ఆ క్రమంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ(రజి)కి ఇకపై మీరు భార్యభర్తలు వేరుగా కాపురం చేయుటకు ఒక గృహాన్ని చూసుకోగలరని సలహా ఇచ్చిరి. అప్పుడు హజ్రత్ అలీ (రజి) తాత్కాలికముగా ఒక గృహాన్ని ఏర్పాటు చేసుకొనిరి. ఆ గృహములోనే హజ్రత్ ఫాతిమా (రజి) కూడ కాపురం చేయుచుండిరి. వివాహ అనంతరం అప్పగింతల రోజున స్వయముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి గృహానికి వెళ్ళి ఒక చెంబులో నీటిని తెప్పించి ఆ నీటిపై దుఆ చేసిరి. ఆ తరువాత ఆ నీటిని హజ్రత్ ఫాతిమా (రజి) మరియు హజ్రత్ అలీ(రజి)పై అల్లాహుమ్మా బారిక్ ఫి హిమా వ బారిక్ అలైహిమా వ బారిక్ లహుమా నస్‌లహుమా అని చదువుచూ చల్లినారు. అనగా ఓ అల్లాహ్!. నీవు ఈ ఇరువురి వైవాహిక జీవితంలో శుభములను చేకూర్చుము, ఇతరులతో కొనసాగు వారి అనుబంధములో కూడ శుభములను చేకూర్చుము, వీరి సంతానంలో కూడ శుభములు చేకూర్చుము. అనగా స్వీయ అనుబంధములు, బంధువు మిత్రుల అనుబంధములు, సమాజంలో కొనసాగు అనుబంధములు అన్నింటిలో వీరికి శుభములు కల్పించుమని దుఆ చేసిరి. వారి సంతానానికి కూడ శుభములు చేకూర్చమని దుఆ చేసినారు. ఆ తరువాత హుజూర్

(స) ఆ నూతన దంపతులను అక్కడే వదిలి తిరిగి తమ ఇంటికి చేరుకొనిరి. ఆ తరువాత ఒక రోజు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఫాతిమా (రజి) ఇంటికి వెళ్ళగా హజ్రత్ ఫాతిమా (రజి) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హజ్రత్ హారిస బిన్ నుఉమాన్ (రజి) కు చాలా గృహాలు ఉన్నాయి, కావున వాటిలో ఒక గృహాన్ని మా కొరకు అడుగమని విన్నవించుకొనిరి. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఫాతిమా (రజి)తో వారు మన కొరకు చాలా గృహాలను ఇచ్చినారు. ఇలాంటి పరిస్థితులలో నేను వారిని మరో గృహాన్ని అడుగడం నాకే సరిగా అనిపించడం లేదని తెల్పిరి. ఈ విషయం ఏదో విధముగా హజ్రత్ హారిస (రజి) కు తెలియగా వారు వెంటనే పరుగెత్తుకుంటూ వచ్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లు వేడుకొనిరి. ఓ రసూలుల్లాహ్! నా సంపదంతయు మీ కొరకు అంకితం. దేవుని ప్రమాణం! నా సంపద నా వద్ద ఉండడం కన్న మీరు స్వీకరించినప్పుడే నాకు అధిక ఆనందము కల్గుతుంది. ఆ తరువాత ఆ వినమ్రులైన అనుచరుడు తన గృహమును ఖాళి చేసి హుజూర్ (స)కు అప్పగించినారు. హజ్రత్ ఫాతిమా (రజి) మరియు హజ్రత్ అలీ (రజి) ఇరువురు ఆ గృహములో కాపురం ప్రారంభించిరి. (సేకరణ: సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 456, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ).

హజ్రత్ ఆయిషా (రజి) ఇలా ఉల్లేఖించిరి. హునైన్ యుద్ధ సమయంలో ఈ రోజు రాత్రి ఎవరు మేలుకువగా ఉంటారు? అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను ప్రశ్నించగా, హజ్రత్ హారస బిన్ నుఉమాన్ (రజి) నెమ్మది నెమ్మదిగా లేచి నిలబడిరి. హజ్రత్ హారస బిన్ నుఉమాన్ (రజి) ఏ విషయంలో కూడ తొందరపడేవారు కాదు. వీరు ఇంత నెమ్మదిగా లేచి నిలబడినందున అనుచరులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో సిగ్గు అనేది వీరి(రజి)ని చెడగొట్టిందని తెల్పిరి. ఆ సమయంలో త్వరగా లేచి నిలబడాలి. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సిగ్గు వీరిని చెడగొట్టినదని అనకుము, సిగ్గు హారసను చక్కదిద్దినదని తెల్పనచో బాగుండునని అనుచరులకు సమాధానమిచ్చిరి. (అల్ మున్తకి మిన్ కితాబి ముకారిముల్ ఇక్లాఖ్ లిల్ ఖరాయితి పుట 68, బాబ్ ఫజీలతుల్ అహయా వ జిసీమ్ ఖత్రా హదీఃస్ 127, ప్రచురణ దారుల్ ఫికర్ దమిష్క్ 1988) హజ్రత్ హారస బిన్ నుఉమాన్ హజ్రత్ అమీర్ ముఆవియా కాలంలో మృతి చెందినారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 372, హారస బిన్ నుఉమాన్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

ప్రస్తావించబడుచున్న మరొక అనుచరులు హజ్రత్ బషీర్ బిన్ సఅద్ గారు. వీరిని అబూ నుఉమాన్ అని కూడ పిలిచెదరు. వీరి తండ్రి గారి పేరు సఅద్ బిన్ సఅలబ, వీరు హజ్రత్ సిమాక్ బిన్ సఅదకు సోదరులు. వీరు ఖజ్‌రజ్ తెగకు చెందినవారు. (అల్ ఇస్తియాబ్ సంపుటి 1, పుట 172, బషీర్ బిన్ సఅద్ (రజి) ప్రచురణ దారుల్ జీల్ బెహ్రూత్ 1992).

వారి తల్లి పేరు ఉనైస బిన్త్ ఖలీఫా, వీరి భార్య పేరు అమ్రూ బిన్త్ రవాహా. హజ్రత్ బషీర్ బిన్ సఅద్ మూర్ఖత్వపు కాలంలోనే చదవడం, వ్రాయడం నేర్చుకున్నారు. ఆ కాలంలో అరబ్ దేశంలో చాలా తక్కువ మంది ప్రజలు చదవడం వ్రాయడం నేర్చుకున్నారు. వీరు బైఅత్ అక్బా సానియాలో 70 మంది అన్సారులతో కలసి పాల్గొన్నారు. వీరు బదర్, ఉహద్ మరియు ఖందఖ్ యుద్ధాలతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి7వ సంవత్సరము షహబాన్ మాసంలో హజ్రత్ బషీర్ బిన్ సఅద ఆధ్వర్యములో 30 మందితో కూడిన ఒక సైన్యాన్ని ఫదక్‌లో గల బనీ ముర్రావైపు పంపినారు. వారితో చాలా భయంకరమైన యుద్ధం జరిగింది. హజ్రత్ బషీర్ (రజి) ఎంతక్ష ధైర్యసహసాలతో పోరాడుచుండగా వారి అరికాలుకు ఖడ్గము తగిలి గాయం ఏర్పడింది. ఫలితముగా తాను అమరులైనట్లుగా వారు భావించుకొనిరి. వీరు స్పృహతప్పి పడిపోయారని, లేదా మృతి చెంది ఉండ వచ్చునని శత్రువులు భావించి వదిలివేసిరి. కాని సాయంత్రము వేళ వారికి స్పృహ వచ్చినది. వీరు ఫదక్ వెళ్ళిరి. ఫదక్‌లో వీరు (రజి) కొన్ని రోజుల వరకు ఒక యూదుని ఇంట్లో బస చేసినారు. ఆ తరువాత మదీనాకు తిరిగి చేరుకొనిరి. అదే విధముగా హిజ్రి 7వ సంవత్సరము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరికి 300 మంది సైన్యాన్ని అప్పగిస్తూ యుమన్ మరియు జుబార్ ప్రాంతాల వైపు సాగనంపిరి. ఈ ప్రాంతము ఫిదక్ మరియు ఖురఅ అనే లోయ ప్రాంతం మధ్యలో గలదు. ఇక్కడ గుత్‌ఫాన్‌కు చెందిన కొందరు వ్యక్తులు ఉయైయన బిన్ హిసున్ ఫజారితో కలసి పోయిరి. వీరందరు ఇస్లాంకు వ్యతిరేకముగా కుట్రలు చేయుచుండిరి. హజ్రత్ బషీర్ (రజి) వారితో పోరాడి వారిని అక్కడి నుండి ప్రారదోలిరి. కొందరిని ముసల్మానులు హతమార్చారు. మరి కొందరిని బంధించి తీసుకవచ్చారు. యుద్ధ సామాగ్రిని కూడ ప్రోగు చేసి తీసుకవచ్చారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 402-403, బషీర్ బిన్ సీనఅద, (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

ఇస్లాంకు నష్టం కల్గించుటకు ప్రయత్నించువారితో ఈ యుద్ధం చేయవలసి వచ్చింది. అందుకే వారి నుండి ముసల్మానులను కాపాడుకొనుటకు ఇలాంటి రక్షణ చర్యలను చేపట్టవలసి వచ్చింది. అంతేగాని హతమార్చడం, వారి సంపదను కొల్లగొట్టడం ఈ యుద్ధలక్ష్యం కాదు. ఈ విషయమును గూర్చి నేను గత జుమా ప్రసంగంలోనే ప్రస్తావించాను. ఒకసారి పొరపాటున ఏ కారణం లేకుండా చేసిన దాడి వలన మీరు ఎందుకు వారిపై దాడి చేశారు? అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులపై కోపాన్ని ప్రదర్శించిరి.

బషీర్ బిన్ సఅదను గూర్చి మరొక కథనము ఈ విధముగా గలదు. వారి కుమారులు హజ్రత్ నుఉమాన్ బిన్ బషీర్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. వీరి కుమారుని పేరు నుఉమాన్ బిన్ బషీర్. ఒకసారి వారి తండ్రిని వారిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుక వచ్చి, నేను నా ఈ కుమారుడికి ఒక బానిసను ఇచ్చాను అని విన్నవించుకొనిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు నీ మిగిలిన కుమారులందరికి ఈ విధముగానే బానిసలను ఇచ్చావా? అని ప్రశ్నించిరి. అందుకు వారు లేదని సమాధానమిచ్చిరి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ కుమారుడిని నుండి ఆ బానిసను తిరిగి తీసుకొనుమని ఆదేశించిరి. (సహి బుఖారి, కితాబుల్ హిబ, బాబ్ హిబతు లిల్ వలద్, హదీస్ 2586).

మరొక కథనములోఈ విధముగా గలదు. హజ్రత్ నుఉమాన్ బిన్ బషీర్ (రజి) ఇట్లు తెల్పిరి. నా తండ్రి తన ధనములో నుండి కొంత ధనాన్ని నాకు ఇచ్చినారు. (ఇది కూడ బుఖారిలో ఉన్నటువంటి కథనము) అందుకు నా తల్లి అమ్రూ బిన్త్ రవాఅ నీవు ఈ విషయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను సాక్షిగా నిలుపనంత వరకు నేను నీతో ఏకీభవించనని తెలిపెను. ఫలితముగా నా తండ్రి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్ళి నాకు బహూకరించిన ధనానికి సాక్షిగా ఉండాలని కోరిరి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు నీ కుమారులందరికి ఈ విధముగానే బహూకరించావా? అని ప్రశ్నించిరి. అందరికి సమానముగా ధనము లేదా ఏదేనినైనను బహూకరించావా? లేదా? అని అడిగిరి. అందుకు


ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
Love for All
Hatred for None

మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ


హజ్రత్ అమీరుల్ మోమినీన్

మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు.” (ఖుత్బా జుమా 1 జనవరి 2016)

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag*

నా తండ్రి లేదని సమాధానమిచ్చిరి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవభీతిని ఏర్పర్చుకొనుము. నీ పిల్లలతో సమానత్వముగా వ్యవహరించుమని ఆదేశించిరి. ఫలితముగా నా తండ్రి ఇంటికి తిరిగి వచ్చి నాకు బహూకరించిన దానిని తిరిగి తీసుకొనిరి. (సహి బుఖారి, కితాబుల్ హిబ, బాబుల్ అష్‌హాదు ఫి హిబ హదీస్ 2587).

సహి ముస్లిం కథనము ప్రకారం నన్ను సాక్షిగా నిలుపకుము, ఎందుకనగా నేను దౌర్జన్యంపై సాక్షిగా నిలబడలేనని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హెచ్చరించిరి. (సహి ముస్లిం, కితాబుల్ హిబాత్, బాబ్ కరాహియతు తఫ్జీలూ బఅజు అవ్‌లాదు ఫిల్ హిబతు, హదీస్ 4182).

ఈ సమస్యను, ఈ హదీస్‌ను విశ్లేషిస్తూ, వివరించుతూ ఇలాంటి బహుమానంలను గూర్చి తెలియజేస్తూ హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (రజి) ఎంతో గొప్పగా, ఎంతో చక్కటి మార్గదర్శకం చేసినారు. వారిట్లు తెల్పిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ ఆదేశం బహుశ కొన్ని అమూల్యమైన వస్తువుల విషయంను గూర్చి అయి ఉండవచ్చును. అంతేగాని చిన్న చిన్న విషయాలకు ఈ ఆదేశం వర్తించదు. ఉదా॥ ఒకవేళ మనం అరటి పండు తినుచున్నచో మన వద్ద ఉన్న పిల్లలకు అరటి పండును ఇస్తాము, ఇతరులు వేరొక చోట ఉండడం వలన వారికి ఇవ్వలేక పోవచ్చును. హదీస్‌లలో గుర్రాలు, ధనము, బానిసలు లేదా మరేదైన విలువైన వస్తువులను గూర్చిన ఉదాహారణలు అధికముగా మనకు లభించును. ఒక సందర్భములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అనుచరునితో ఇట్లనిరి. ఒకవేళ ఇవ్వదలచుకున్నచో ప్రతి ఒక్క కుమారుడికి ఒక్కొక్క గుర్రమును ఇవ్వము లేదా ఎవరికి ఇవ్వకుము. అందుకు కారణం అరబ్ దేశంలో గుర్రాలు చాలా ఖరీదైనవి. ఒకవేళ బానిసలను గూర్చి అయినచో బానిసలు కూడ ఆస్థిగానే భావించేవారు. ఒక విలువైన వస్తువుగా భావించేవారు. సోత్తుగా భావించేవారు. అందుకోసమే తిరస్కరించడం జరిగింది. గుర్రాలను కూడ అరబ్‌లు చాలా విలువైన ఆస్థిగా భావించేదరు) కావున ఒకరి పట్ల మరొకరికి అసూయ ద్వేషాలు వంటివి రేకెత్తించునట్టి వస్తువుల విషయంలో ఈ ఆదేశం వర్తించును. ఒక కుమారుడికి ఇచ్చి మరొక కుమారుడికి ఇవ్వనిచో ఒకరి పట్ల మరొకరి హృదయంలో వైషమ్యాలు పెరుగును. మరల వారు (రజి) ఇలా తెల్పిరి. అంతేగాని చిన్న చిన్న అంశాలకు ఈ ఆదేశం వర్తించదు. ఉదా॥ మనం బజార్‌కు వెళ్ళినప్పుడు మనతో ఒక బాలుడు వచ్చినచో అతనికి మనం కోటు కొరకు వస్త్రంను కొనుగోలు చేసినచో అది సమంజసమే అవుతుంది. అంతేగాని అందరికి ఒకేసారి కొనుగోలు చేయనంత వరకు ఏ ఒక్కరికి కొనుగోలు చేయకూడదని ఆలోచించడం సమంజసం కాదు. మరల వారిట్లు తెల్పిరి. కొన్ని సందర్భాలలో మనకు ఎవరైన ఏదైన బహుమానంను పంపినప్పుడు ఆ సమయంలో మన వద్ద ఉన్న కుమారుడు ఇది నాకు ఇవ్వమని అడిగినచో మనం అతనికి ఇచ్చేస్తుంటాము. అంత మాత్రమున మనం మిగిలిన వారికి ఇవ్వమని అర్థం కాదు. ఈ సారి ఎక్కడి నుండైన మరల బహుమానం వచ్చినచో మరొకరికి ఇచ్చేదమని అర్థం. కావున ఈ ఆదేశం ఇలాంటి చిన్న చిన్న అంశాలకు చెందినది కాదు. కేవలం పెద్ద పెద్ద అంశాలకు అది కూడ ఏదేని తారతమ్యం చూపినచో పరస్పరం వైరములు కల్గునట్టి అంశాలకు చెందును. నా సాంప్రదాయమేమనగా నా కుమారులలో ఎవరైన యవ్వనంలోకి అడుగిడినచో నేను వారికి ఒక భూమిని ఇచ్చేదను. ఫలితముగా వారు దానిపై వసియ్యత్ చేయుదురు. (వారికి ఆస్థిగా ఉండును, వారు వసియ్యత్ చేయుదురు, అందుకు చందా కూడ చెల్లించెదరు). అంతమాత్రమున నేను నా మిగిలిన కుమారులకు అన్యాయం చేయుచున్నానని ఏమాత్రం అర్థం కాదు. మిగిలిన వారు యవ్వనంలోకి అడుగిడగానే వారికి కూడ కొంత భూమిని అప్పగించెదను. ఆస్థికూడ ఇతరులలో తారతమ్యాలను పెంచునట్టి కాకూడదు. ఒకవేళ ఎవరైన తన మిగిలిన కుమారులలో ఈర్ష్య కలుగునట్టి ఆస్థిని బహుకరించినచో దానిని తిరిగి తీసుకోవలెనని ఖుర్‌ఆన్ ఆదేశించెను. బంధువులు కూడ వారిని ఇలాంటి పాపముల నుండి కాపాడవలెను. (అల్ ఫజల్, ఏప్రిల్ 16, 1960, పుట 5).

మరొక సందర్భములో కూడ ఇలాంటి బహుమానంనకు చెందిన సమస్యయే ఎదురైనది. ముఫ్తి గారు చర్చకు తీసుకవచ్చినప్పుడు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఈ విధముగా తెల్పిరి. ఈ విషయంలో మనం ఆస్థి పంపకాలను గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్ ఇచ్చినటు వంటి ఆదేశాలను చూడవలసియుంది. పవిత్ర ఖుర్‌ఆన్ ఇలాంటి బహుమానంను గూర్చి ఎక్కడ ప్రస్తావించలేదు. కేవలం వారసులను నిర్ణయించడం జరిగింది. అందరికి సమాన భాగాలు వర్తించునని తెల్పినది. కొన్ని సందర్భాలలో ప్రజలు వారి ఆస్థలను పంపకాలు చేయునప్పుడు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోరు. ఫలితముగా వ్యాజ్యములు కొనసాగుతుంటాయి. కోపతాపాలు పెరుగుతుంటాయి.

మరల వారిట్లనిరి. ఖుర్‌ఆన్ నిర్ణయించిన భాగాలను మనం మార్చలేము. ఆ విధముగా భాగాలు ప్రకటించుటలో గల ఆంతర్యమేమిటని మాత్రమే మనము ఇప్పుడు చూడాలి. పంపకాల దృష్ట్యా కుమారులందరికి సమానంగా ఎందుకు పంచి ఇవ్వాలి?. ఒక కుమారుడి ఫిర్యాదు మేరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరొక కుమారుడికి కూడ కొనుగోలు చేసి ఇవ్వుము లేదా ఆ కుమారుడి నుండి కూడ ఇచ్చిన దానిని వెనుదిరిగి తీసుకొనుమని ఎందుకు ఆదేశించారు?. అందులో గల ఆంతర్యమేమనగా ఏ విధముగానైతే పిల్లలు తమ తల్లిదండ్రుల పట్ల విధేయతను ప్రదర్శించడం ముఖ్యమో అదే విధముగా తల్లిదండ్రులు కూడ తమ పిల్లలను సమానంగా చూసుకోవడం, సమానంగా ప్రేమించడం, ఆధరించడం కూడ ముఖ్యమే. ఒకవేళ తల్లిదండ్రులు ఈ ఆదేశాన్ని వ్యతిరేకిస్తూ నడుచుకున్నచో, ఒకవైపే మ్రొగ్గు చూపినచో బహుశ పిల్లలు కూడ వారి బాధ్యతల నుండి తప్పుకొందురు. పిల్లలు వారి తల్లి దండ్రుల బాధ్యతను నెరవేర్చెదరు, కాని వారు తమ బాధ్యతలను నెరవేర్చునప్పుడు అనగా తల్లి దండ్రులకు సేవ చేయునప్పుడు వారు మనస్పూర్తిగా, ప్రేమగా సేవ చేయలేక పోవుదురు. లేదా పిల్లలు నామ మాత్రముగా వారికి సేవ చేయుదురు. అల్లాహ్ తాలా ఆదేశించినాడని, అందుకే సేవ చేయాలని చేయుదురు తప్ప, ప్రేమతో మనస్పూర్తిగా సేవ చేయలేరు.

పిల్లల పట్ల నడిచే ఇలాంటి నడవడిక, తల్లి దండ్రులు మరియు పిల్లలలో ఉండే ప్రేమానురాగాలు నాశనమగుటకు కారణమైనదని కొందరు వ్రాస్తుంటారు. అందుకోసమే ఇస్లాం ఇలాంటి నడవడికను రద్దు చేసింది. పైగా వసియ్యత్, బహుమానం పిల్లలకు కాదు ధార్మిక అవసరాల కొరకు మరియు ఇతర బంధువు మిత్రుల కొరకు అని తేల్చి చెప్పింది. పిల్లలు మరియు వారసులు కాకుండ ఇతరుల కొరకు మనం వసియ్యత్ చేయవచ్చును లేదా బహుమానంగా ఇవ్వవచ్చును. ఎందుకనగా అలాంటివారు ఆస్తిలో హక్కును కల్గి ఉండరు. ఈ విధానం వలన పిల్లలు నష్టపోరు, వారి వ్యక్తిత్వం దెబ్బతినదు. దేవుని మార్గంలో ఖర్చు చేయబడుతుంది కావున వారిలో ఎలాంటి ద్వేషాలు ఏర్పడవు. వారికి ఎలాంటి బాధ కలుగదు. కాని బహుమానం గాని వసియ్యత్ గాని వారసులలో ఏ ఒక్కరికైన వ్రాసినచో అది చెల్లుబాటు కాదు. ఈ అంశంలో


**ఇమామ్ వాఖ్యములు**

**"ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)**

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

**ఇమామ్ వాఖ్యములు**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసాదించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

ఒక విషయాన్ని అర్థం చేసుకోవాలి. అదే మనగా సమయానుకూల బాధ్యతను నెరవేర్చవలసి ఉంటుంది. అందుకు ఉదాహరణను ఈ విధముగా అర్థం చేసుకోవచ్చును. ఒక వ్యక్తికి నలుగురు కొడుకులు. అతడు అందరి కన్న పెద్ద కుమారుడిని ఎం.ఏ చదువించాడు. మిగిలిన కుమారులు చిన్న చిన్న తరగతులలోనే కొనసాగుచున్నారు. అనుకోకుండా అతని ఉద్యోగం పోయినది. లేదా అతని ఆదాయం తగ్గిపోయినది. ఫలితముగా మిగిలిన కుమారుల చదువు మధ్యలోనే ఆగిపోయింది. కావున దీనిని ఆసరగా చేసుకొని అతడు పెద్ద కుమారుడికి మరియు మిగిలిన కుమారుల మధ్య తారతమ్యాలు చూపడని ఆరోపణలు చేయడం సమంజసం అనబడదు. అది కేవలం అనుకోకుండా జరిగిన సంఘటన మాత్రమే. వాస్తవానికి నేను పెద్ద వాడిని చదువించిన తరువాత మిగిలిన వారిని కూడ క్రమక్రమముగా ఎం.ఏ వరకు చదువించెదనని లేదా వారు చదువుకున్నంత వరకు చదువించెదననిఅతడు ఊహించుకున్నాడు. అనగా అవసరాల దృష్ట్యా అతడు ఆ బాధ్యతను పంచుకున్నాడు. (అతనిది సత్సంకల్పమే) ప్రస్తుతం నేను ఈ పని చేస్తాను. ఆ తరువాత రెండవ కుమారుడి సమయం రాగానే నేను ఇలా నడుచుకుంటాను అని భావించుకొనెను. కాని అంతలోనే పరిస్థితులు మారిపోయినవి. ఫలితముగా అతడు తన ఆశయాలను నెరవేర్చుకోలేక పోయాడు. కాని ఇందుకు భిన్నముగా ఎవరైన ఒక తండ్రి, తన పెద్ద కుమారుడికి సంతానం కలుగగానే అతనికి రెండు వేల రూపాయలు ఇచ్చి నీవు వ్యాపారం చేసుకొమ్మని సహకరించి, రెండవ కుమారుడికి సంతానం కల్గినప్పుడు ఏ విధమైన సహాయం చేయకున్నచో ఇది సమంజసం అనబడదు. ఇది తారతమ్యములు కలుగజేయునట్టి చర్య అగును. మొత్తానికి బహుమానం, అస్తి పంపకాల విషయంలో ఈ శాస్త్రీయ సిద్దాంతాలను ప్రతి ఒక్కరు ఆస్తులను పంచునప్పుడు, వసియ్యత్ చేయునప్పుడు, బహుమానంలను ఇచ్చునప్పుడు తప్పకుండా గుర్తుపెట్టుకోవలెను. (ముస్లేహ్ మౌవూద్ (రజి) ఉపదేశములు, సయ్యద్ శంషుల్ హఖ్ మురబ్బి సిల్‌సిలా గారు పుట 316-317).

ఖందఖ్ యుద్ధ సమయంను గూర్చి మరొక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ బషీర్ బిన్ సఅద్ (ఈ అనుచరుని ప్రస్తావనయే కొనసాగు చున్నది) కుమార్తె ఈ విధముగా తెల్పుచున్నది. నా తల్లి అమ్రా బిన్త్ రవాఅ నా బట్టలలో కొన్ని ఖర్జూరములు వేసి, ఇవి మీ తండ్రిగారికి మరియు మామ గారికి ఇచ్చి ఇవే మీ కొరకు ఉదయపు భోజనమని తెల్పి రమ్మని కోరిరి. వారి (రజి) కుమార్తె మరల ఇట్లనిరి. నేను ఆ ఖర్జూరములను తీసుకొని బయలు దేరినాను. ఆ క్రమంలోనే నేను నా తండ్రిని, మేనమామను గాలించుతూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నుండి వెళ్ళుచుండగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను చూసి ఓ బాలికా! నీ వద్ద ఏమి యున్నవి? అని ప్రశ్నించిరి. అందుకు నేను ఓ రసూలుల్లాహ్! ఇందులో ఖర్జూర ఫలములు గలవని, వీటిని మా అమ్మ మా తండ్రిగారైన బషీర్ బిన్ సఅద్ మరియు మా మేనమామ అయిన అబ్దుల్లాహ్ బిన్ రవాఅ కొరకు పంపినారని విన్నవించు కొంటిని. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ బాలికతో ఆ ఖర్జూరములను నాకు ఇవ్వమని ఆదేశించిరి. నేను ఆ ఖర్జూరములను హుజూర్ (స) రెండు చేతులలో పోశాను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఖర్జూరములను ఒక వస్త్రముపై పోసిరి. ఆపై వాటిని మరోక వస్త్రముతో కప్పి పుచ్చినారు. అనుచరులను భోజనానికి పిలువుమని మరోక అనుచరున్ని ఆదేశించినారు. ఫలితముగా గొయ్యి త్రవ్వు వారందరు ఏకమైనారు. వారందరు ఆ ఖర్జూరములను ఆరగించసాగిరి. ఆ ఖర్జూరములు రెట్టింపవసాగాయి. ఖందఖ్ ప్రజలందరు ఆరగించిన తరువాత ఖర్జూరములు వస్త్రము అంచునుండి క్రింద పడసాగాయి. వాటిలో చాలా శుభములు కలిగినాయి. (సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 454 -455, బాబ్ మా జహరల్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మిన్ ఆలే ఆయాత్ ఫి హఫ్రల్ ఖందఖ్, ప్రచురణ దారే ఇబ్నే హజమ్ బెహ్‌రూత్ 2009).

హజ్రత్ అబూబకర్ (రజి) ఖిలాఫత్ కాలంలో అనగా హిజ్రి 12వ సంవత్సరములో హజ్రత్ బషీర్ (రజి) హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి)తో కలసి అయినుత్త్రము యుద్ధంలో పాల్గొనిరి. ఆ యుద్ధంలోనే హజ్రత్ బషీర్ (రజి) వీరమరణం పొందిరి. (అసాబ సంపుటి 1, పుట 442, బషీర్ బిన్ సఅద్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995).

అయినుత్త్రము కూఫాకు సమీపంలో ఉన్న ఒక్క ప్రాంతం. ముసల్మానులు ఆప్రాంతముపై హిజ్రి 12వ సంవత్సరములో హజ్రత్ అబూబకర్ (రజి) ఖిలాఫత్ కాలంలో విజయం సాధించినారు. (ముఅజుముల్ బల్‌దాన్ సంపుటి 4, పుట 199, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 7వ సంవత్సరము జుల్ ఖాఇద మాసంలో బదులు ఉమ్రా కొరకు బయలుదేరుటకు ముందు ఆయుధాలను పంపినారు. అట్టి ఆయుధాలకు రక్షకుడిగా హజ్రత్ బషీర్ బిన్ సఅద (రజి)ను నియమించిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి3, పుట 403, బషీర్ బిన్ సఅద (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

బదులు ఉమ్రాను గూర్చి తెలుపనదేమనగా హుదేబియాలో చేసుకున్న సంధి వలన ఆ సంవత్సరము ఉమ్రా చేయలేక పోయారు. ఆ సంధిలో "ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చే సంవత్సరము మక్కాకు చేరుకొని ఉమ్రాను పూర్తి చేయుదురు. మూడు రోజులు మక్కాలో బస చేయుదురు" అని ఒక నిబంధన వ్రాసుకోవడం జరిగింది. (సహి బుఖారి కితాబుల్ మఘాజి, బాబ్ ఉమ్రతుల్ ఖజాఅ హదసీం 4252).

తరువాత సంవత్సరం అందులో ఉన్న నిబంధనను అనుసరించి హిజ్రి 7వ సంవత్సరము జుల్ ఖాయిద మాసంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉమ్రా చెల్లించుటకు మక్కా బయలు దేరినారు. అంతకు ముందు " గత సంవత్సరము హుదేబియాకు వచ్చిన వారందరు నా వెంట రావలెను " అని ప్రకటన కూడ చేసిరి. కావున ఖైబర్ యుద్ధంలో వీరమరణం పొందినవారు, లేదా యుద్ధంలో గాయపడి తరువాత కాలంలో మరణించినవారు తప్ప హుదేబియాలో పాల్గొన మిగిలిన వారందరు హుజూర్ (స) వెంట బయలు దేరినారు. ఈ క్రమంలోనే కొందరికి ఆయుధాలను అప్పగించి ముందుకు పంపినారు. ఉమ్రా కోసం వెళ్ళువారికి ఆయుధాలు ఎందుకు? అనేది ఇక్కడ తలెత్తునట్టి ప్రశ్న. ఇందు కొరకు మనకు లభించు సమాధానమేమనగా, మక్కాకు చెందిన అవిశ్వాసులు తమ వాగ్దానంను పూర్తి చేస్తారనే నమ్మకం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నమ్మకం కలుగలేదు. అనూహ్యముగా ఒకవేళ యుద్ధం జరిగినచో, అందుకని ముందు జాగ్రతగా యుద్ధంనకు కావలసిన ఆయుధాలను ముందుగానే మక్కాకు పంపించడం జరిగింది. బయలు దేరుటకు ముందు అబూ రహమ్ ఘఫ్ఫారి అనే అన్సారి అనుచరుడిని హుజూర్ (స) మదీనాకు నాయకుడిగా నియమించిరి. 2000వేల మంది ముసల్మానులు, అందులో 100 మంది గుర్రాలపై స్వారి చేయువారు గలరు, హుజూర్






(స)తో కలసి మక్కాకు ప్రయాణమైనారు. ఖుర్బాని కొరకు 60 ఒంటెలు కూడ వారితో పాటు గలవు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయుధాలతో మరియు యుద్ధ సామాగ్రితో మక్కాకు ప్రయాణమైన విషయం తెలియగానే మక్కా వాసులు భయభ్రాంతులకు గురైనారు. వాస్తవాన్ని తెలుసుకోవడం కోసం వారు కొంత మందిని మర్ర జ్జహర్ ప్రాంతం వరకు రాయబారులుగా పంపినారు. వీరు ముందు ప్రయాణిస్తున్న సైన్యానికి నాయకుడైన ముహమ్మద్ బిన్ ముసల్మా (రజి)ను మర్ర జ్జహర్ ప్రాంతంలో ఖురైష్ రాయబారులు కలుసుకొనిరి. నబీయేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం హుదేబియా నిబంధన ప్రకారవే ఆయుధ రహితముగానే మక్కా ప్రవేశించుదురనే నమ్మకాన్ని వారు (రజి) ఖురైష్ రాయబారులకు కల్పించిరి. ఫలితముగా వారు సంతృప్తిని వ్యక్తపర్చిరి. ఆ క్రమంలోనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి 60మైళ్ళ దూరంలో ఉన్నటువంటి ఉజుజ్ ప్రాంతానికి చేరుకోగానే ఆయుధాలన్నింటిని అక్కడే భద్రపర్చిరి. ఆపై బషీర్ బిన్ సఅద నాయకత్వంలో మరికొందరు అనుచరులను ఆయుధాల రక్షణకై నియమించిరి. హుజూర్ (స) కేవలం ఒక ఖడ్గం తప్ప మరేమి తమ వెంట తీసుకవెళ్ళలేదు. అనుచరుల సమూహంతో లబ్బేక్‌ను ఉచ్చరిస్తూ ఖాన కాబా వైపు ముందుకు వెళ్ళసాగిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పూర్తిగా ఖాన కాబాలోకి చేరుకున్న తరువాత అక్కడి ఖురైష్‌లు ఈ దృశ్యాన్ని చూడలేక ఆ సమయంలో ఈర్ష్యతో చుట్టు ప్రక్కల ఉన్నటువంటి గుట్టలపైకి వెళ్ళిపోయారని కూడ చెప్పుకోవడం జరిగింది. ముసల్మానులు ఈ విధముగా ప్రదర్శనలు చేయడం మేము చూడలేక పోవుచున్నామని అనేకులు తెల్పుచూ గుట్టలపైకి వెళ్ళగా మరి కొందరు వారి సలహా మండలి అయినటువంటి దారున్నద్వాలో ఏకమయ్యి, ఏకేశ్వరత్వపు మైకంలో మునిగిపోయిన ముసల్మానుల ప్రదర్శనలను కన్నులు తెరచి అసూయతో చూడసాగిరి. మరి కొందరు ఈ ముసల్మానులు ఆకలి దప్పికలతో ఉన్నారు, వీరు ఎలా ప్రదర్శనలు చేయుదరని చర్చించుకోసాగిరి. వారిని ఆకలి మరియు మదీనా వాతవరణం చాలా బలహీనులను చేసిందని చెప్పుకోసాగిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్ హరామ్‌కు చేరుకొని ఇజ్తిబా చేసుకొనిరి. అనగా తమ వద్ద ఉన్నటువంటి దుప్పటిని తమ కుడి భుజం, కుడి భాగం కనబడునట్లుగా చుట్టుకొనిరి. ఆపై ఈ అవిశ్వాసులపై తమ శక్తి సామార్థ్యములను ప్రదర్శించువారిపై అల్లాహ్ కరుణించుగాకా! అని దుఆ చేసిరి. అవిశ్వాసులు మాట్లాడుకుంటున్న మాటలు హుజూర్ (స)కు వినిపించాయి. అందుకే వారు (స) అనుచరులతో మీ గురించి అవిశ్వాసులు ఈ విధముగా మాట్లాడుకుంటున్నారు. కావున మీరు మీ బల ప్రదర్శనను ప్రదర్శించుమని ఆదేశించిరి. వారికి మీ బలహీన శరీరం గాకుండా దృఢమైన శరీరం, విశాలమైన చాతి కనిపించునట్లుగా ప్రదర్శనలు చేయుమనిరి. ఆ తరువాత హుజూర్ (స) తమ అనుచరులతో కలసి మొదటి మూడు ప్రదక్షణలు చేతులు ఊపుకుంటు హుందాగా వడివడిగా నడుచుకుంటూ ప్రదక్షనలు చేసినారు. ఈ ప్రక్రియనే అరబి భాషలో రమల్ అందురు. ఈ సాంప్రదాయం నేటికి కొనసాగుచున్నది. ప్రళయదినం వరకు కూడ కొనసాగును. ప్రదక్షణలు చేయు ప్రతి ప్రదక్షికుడు మొదటి మూడు ప్రదక్షణలు రమల్‌గా చేయును. ఇది ఈ రమల్ వాస్తవికత. (వివరణ జర్కాని అలా మవాహిబు అల్ లదునియా సంపుటి3, పుట 314-317, 321-323, బాబ్ ఉమ్రతుల్‌ఖజా, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996) ( సీరత్ ఇబ్నే హష్షామ్ పుట 529, బాబ్ ఉమ్రతుల్ ఖజా.... ప్రచురణ దారే ఇబ్నే హజమ్ బెహ్‌రూత్ 2009) (లుఘతుల్ హదీస్ సంపుటి 2, పుట 163, ప్రచురణ నుఉమాని ఖుతుబ్ ఖాన లాహోర్ 2005).

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్ని ఉమ్రాలు చేశారు?. ఈ విషయంను గూర్చి బుఖారి హదీలను క్షుణ్ణముగా పరిశీలించినచో ఉల్లేకుడు ఈ విధముగా తెల్పినాడు. నేను హజ్రత్ అనస్ (రజి)ను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్ని ఉమ్రాలను చేశారు? అని ప్రశ్నించగా, వారు 4 అని సమాధానమిచ్చిరి. ఉమ్రా హుదేబియా ఇది జుల్ ఖాయిదలో చేయడం జరిగింది. వాస్తవానికి ఆ సంవత్సరం ఉమ్రా చేయలేదు. కాని హుదేభియా ప్రాంతములో ఖుర్బాని ఇచ్చినందున, తల నీలాలు తీసినందున కొందరు దీనిని కూడ ఉమ్రా గానే లెక్కించెదరు. రెండవ ఉమ్రా అన్యారాధులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హుదేబియాలో అడ్డుకున్న తరువాతి సంవత్సరం చేయడం జరిగింది. అనగా తదుపరి సంవత్సరం జుల్‌ఖాయిదా మాసంలో చేయడం జరిగింది. ఇది రెండవ ఉమ్రా. అనగా మొదటి సంవత్సరం ఉమ్రా కొరకు బయలు దేరారు, కాని హుదేబియా ప్రాంతంలో ఖురైష్‌లు అడ్డుకొని నిబంధనలు వ్రాసుకొనిరి. ఆ సమయంలో కేవలం ఖుర్బాని ఇవ్వడం జరిగింది మరియు తల నీలాలు తీయించుకోవడం జరిగింది. తదుపరి సంవత్సరం నిబంధనల ప్రకారం జుల్ ఖాయిదా మాసంలోనే ఉమ్రా చేయడం జరిగింది. ఆ తరువాత మూడవ ఉమ్రా జిఇరాన సమయంలో చేయడమైనది. అనగా యుద్ధ సంపదను పంచిపెట్టిన సంవత్సరం. ఉల్లేకుడు ఇట్లనెను. నా దృష్టిలో బహుశా ఇది హునైన్ యుద్ధ సంపదను పంచిపెట్టిన సంవత్సరం. ఆ యుద్ధం తరువాత కూడ హుజూర్ (స) ఉమ్రా చేశారు. ఉల్లేకుడు మరల ఇట్లు ప్రశ్నించెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్ని హజ్ యాత్రలు చేశారు?. అందుకు హజ్రత్ అనస్ రజి ఒక్కటే అని సమాధానమిచ్చిరి. హుజూర్ (స) హజ్ యాత్ర ముగించిన తరువాత కూడ ఉమ్రా చేసినారు. కావున కొందరు నాలుగు ఉమ్రాలుగా లెక్కిస్తుంటారు. మరి కొందరు మాత్రం రెండుగానే లెక్కిస్తుంటారు.

(సహి బుఖారి కితాబుల్ ఉమ్రత్, బాబ్ కమ్ ఉతమిరు అన్నబియ్యు (స) హదీస్ 1778, 1779).

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) హస్తముపై సఖీఫా బనూ సఅద రోజున అన్సారులలో బైఅత్ చేసినవారిలో హజ్రత్ బషీర్ బిన్ సఅద్ (రజి) మొదటి వారు. (ఇస్తియాబ్ సంపుటి 1, పుట 172, 173 బషీర్ బిన్ సఅద (రజి) ప్రచురణ దారుల్ జీల్ బెహ్‌రూత్ 1992).

సఖీఫా బనూ సఅద అనగానేమి?. దీనిని గూర్చి ఈ విధముగా లిఖించబడి యున్నది. మదీనాలో బనూ ఖజ్‌రజ్ తెగవారు కూర్చొను ప్రదేశంను సఖీఫా బనూ సఅద అని పిలుస్తుంటారు. (ముఅజముల్ బలదాన్ సంపుటి 3, పుట 259, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) మొత్తానికి ఇదొక గది. లేదా ఆ కాలంలో ఒక షెడ్డుగా దానిని నిర్మించుకున్నారు. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత ఇక్కడే అనగా సఖీఖ బనూ సఅదలో బనూ ఖజ్‌రజ్ వారు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తరాధికారి విషయంలో ఒక సమావేశం ఏర్పాటు చేసినారు. ఆ సమావేశం గూర్చి హజ్రత్ ఉమర్ (రజి)కు తెలియజేస్తూ దాంబికులు మరియు అన్సారుల వలన ఏదేని విపత్తు తలెత్తవచ్చుననే ఆందోళనను కూడ వ్యక్తపర్చిరి. అందుకు వెంటనే హజ్రత్ ఉమర్ ఫారూఖ్ (రజి) హజ్రత్ అబూబకర్ (రజి) తమ వెంట తీసుకొని సఖీఫా బనూ సఅదకు చేరుకొనిరి. అక్కడ చేరుకోగా బనూ ఖజ్‌రజ్ వారు తమకు తాము ఉత్తరాధికారత్వంనకు అర్హులమని ప్రకటించు కొనుచుండగా బనూ ఔస్ వారు వారిని వ్యతిరేకించుచుండిరి. వారు మదీనాకు చెందిన అన్సారులలోని ఇరు వర్గీయులు. అట్టి సమయంలో ఒక అన్సారి అనుచరుడు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సలహాను గుర్తుచేసిరి. దానిసారంశమేమనగా నాయకులు ఖురైష్‌ల నుండే ఎన్నుకోబడుదురు. ఈ విషయం అక్కడ వాదోపవాదాలు చేయుచున్న వారి హృదయాలలో దిగిపోయినది. ఫలితముగా అన్సారులు తమ ప్రకటనలను విరమించుకున్నారు. ఆపై వెంటనే అందరు కలసి హజ్రత్ అబూబకర్ (రజి) హస్తముపై బైఅత్ చేసినారు. అయినా కూడ హజ్రత్ అబూబకర్ (రజి) " మీరందరు సఖీఫా బనూ సఅది బైఅత్ నుండి స్వతంత్రులు. ఒకవేళ ఎవరికైన ఏదేని అభ్యంతరం ఉన్నచో తెలుపండి " అని మూడు రోజుల వరకు ప్రకటిస్తూనే ఉన్నారు. కాని ఎవరు కూడ ఎలాంటి అభ్యంతరమును తెలుపలేదు. ఈ విషయమును డాక్టర్ హామీదుల్లాహ్ సాహెబ్ గారి పుస్తకము నుండి సేకరించడమైనది. (సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 668, అమర్ సఖీఫా బని సఅద, ప్రచురణ దార్ ఇబ్నే హజమ్ బెహ్‌రూత్ 2009) ( సేకరణ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నాయకత్వం, ఉత్తారాధికత్వం. రచయిత డాక్టర్ హామీదుల్లాహ్ అనువాదం ప్రొఫేసర్ ఖాలిద్ పర్వేజ్, పుట 155-156, ప్రచురణ అల్ మక్తబతు రహ్మానియత్ లాహోర్).

కాని దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఈ విధముగా గలవు.

ఎప్పుడైతే ఇలాంటి సమావేశం ప్రారంభమైనదో, పరస్పరం చర్చించుకోవడం ప్రారంభించారు. దాంబికులు అన్సారులను రెచ్చగొట్టుటకు ప్రయత్నిస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకొని హజ్రత్ ఉమర్ (రజి) మరియు హజ్రత్ అబూబకర్ (రజి) ఇరువురు అక్కడికి చేరుకోగా, అన్సారులు తమ అభిప్రాయమును వ్యక్తపర్చిరి. ఫలితముగా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) కూడ తమ అభిప్రాయమును వ్యక్తపర్చిరి. ఆ కార్యక్రమము ద్వారా బహిర్గతమవునదేమనగా అన్సారులు, ముఅజిర్‌లు ఇరువురు ఇస్లాం ప్రగతి కొరకు ఆలోచించుచుండిరి. మరోవైపు దాంబికులు అల్లరులు సృష్టించుటకు ప్రయత్నించసాగిరి. కాని అన్సార్‌లలోని విశ్వాసులు ఇస్లాం ప్రగతి కొరకే ఆలోచించుచుండిరి. అనగా అన్సార్‌లలోనైన, ముఅజిర్‌లలోనైన ఖిలాఫత్ లేదా ఇమామత్ స్థాపన తప్పకుండా జరగాలి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత వీరందరు ఖిలాఫత్‌ను ఆశించుచుండిరి. ఈ ఆకాంక్షయే వారిలో బలంగా గలదు. వారు ఒక్కరోజు కూడ జమాఅత్ లేకుండా, ఇమాం లేకుండా జీవించుటకు సిద్ధముగా లేకుండిరి. ఈ క్రమంలోనే అన్సార్‌లలో నుండే అమీరు ఎన్నుకోబడాలని ఒకరు అభిప్రాయమును తెల్పిరి. మరొకరు ముఅజిర్‌లలో నుండి అమీర్‌ను ఎన్నుకోవాలని అభిప్రాయమును తెల్పిరి. ఎందుకనగా వీరిని కాదన్నచో అరబ్‌లో ఎక్కడ కూడ అధికారం నిలువదు. ఈ రెండు కాకుండా ఇరువర్గాల నుండి అనగా అన్సార్‌లలో నుండి ముఅజిర్‌లలో నుండి ఒక్కొక్కరుగా ఇరువురు అమీర్‌లు ఎన్నుకోబడాలని మరొకరు అభిప్రాయమును వ్యక్తపర్చిరి. ప్రస్తుత సమయంలో ఖురైష్‌ల నుండే అమీర్‌ను ఎన్నుకోవడం అత్యవసరమని ముఅజిర్‌లు అన్సారులకు నచ్చజెప్పిరి. ఈ క్రమంలోనే వారు తమ వాదనలకు బలాన్ని చేకూర్చుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఖురైష్‌ల నుండే ఇమాంను ఎన్నుకోబడాలని తెల్పు హుజూర్(స) గారి ఒక భవిష్యవాణిని **అల్ అయిమ్మతు మిన్ ఖురైషి**ని కూడ సాక్షిగా ప్రవేశపెట్టిరి. అనగా ఖురైష్‌ల నుండే ఇమాంలు ఎన్నుకోబడాలి. ఈ విషయమును గూర్చి పైన కూడ తెలుపడం జరిగింది. (సీరతుల్ హల్బియా, సంపుటి 3, పుట 504-506, బాబ్ యజ్‌కురూ ఫిహి మిదతుల్ మర్జా .. ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002).

హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జరాహ్ అన్సార్‌లను ఉద్దేశించి ఇలా ప్రసంగించిరి. ఓ మదీనాకు చెందిన అన్సార్‌లారా!. మీరు అందరికన్న ముందుగా ఈ ధర్మానికి సేవ చేయుటకు తమను తాము అర్పించుకున్నారు. కావున నేడు మీరు ఈ ధర్మము చెడుపోవుటకు, విచ్చలవిడిగా అవుటకు కారకులు కాకుము. అన్సార్‌లలో నుండి అమీర్‌గా ఎన్నుకోబడాలని లేదా అన్సార్‌లలో నుండి ముఅజిర్‌లలో నుండి ఒక్కొక్కరు అమీర్‌గా ఎన్నుకోబడాలని సలహాలు ఇవ్వకుము. వాస్తవంతో కూడిన ఈ ప్రసంగం అన్సార్‌లపై చాలా ప్రభావం చూపినది. ఆ తరువాత హజ్రత్ బషీర్ బిన్ సఅద ఈ అనుచరుడుని గూర్చియే ప్రస్తావించబడుచున్నది. లేచి నిలబడి అన్సార్‌లను ఉద్దేశించి ఇలా ప్రసంగించిరి. ఓ అన్సార్‌లారా!. దేవుని ప్రమాణం!. అన్యారాధులతో జిహాద్ చేయుటలో, ధర్మ పటిష్టతలో ముఅజిర్‌ల కన్న మనకే అధిక ప్రాధాన్యత గలదు. ఇది మనం కేవలం అల్లాహ్ ప్రీతి కొరకు, అతని ప్రవక్త విధేయతలో, మన ఆత్మ సంస్కరణ కొరకై చేశాము. ఇప్పుడు మనం గర్వమును, ఘనతను ప్రదర్శించుకోవడం, ధార్మిక సేవకు ఫలితముగా ప్రాపంచికపు రంగుగల ఇలాంటి అధికారంను కోరడం మనకు శ్రేయస్సుకరం కాదు. మన ప్రతిఫలం అల్లాహ్ సన్నిదిలో గలదు. అతడే మనకు సరిపోవును. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖురైష్‌ల వర్గానికి చెందినవారు. కావున వారే ఈ ఖిలాఫత్‌కు అర్హులు. మనము వారితో పోరాడువారము కాకూడదు. అల్లాహ్ ఇలా చేయకుండును గాకా!. ఓ అన్సార్‌లారా! అల్లాహ్ భీతిని కల్గియుండుము. ముఅజిర్‌లతో విభేదించకుము. ఇలా ప్రసంగించిన తరువాత హజ్రత్ హబ్బాబ్ బిన్ మున్జిర్ అన్సార్‌ల ప్రాధాన్యతను గూర్చి ప్రసంగించసాగిరి. కాని వెంటనే హజ్రత్ ఉమర్ (రజి) పరిస్థితిని అదుపులోకి తీసుకొనిరి. నేను సంక్షిప్తముగా ప్రస్తావించుచున్నాను. హజ్రత్ అబూబకర్ (రజి) హస్తమును తీసుకొని మా బైఅత్ తీసుకొనుమని కోరిరి. వెంటనే హజ్రత్ ఉమర్ (రజి) హజ్రత్ అబూబకర్ (రజి) హస్తముపై బైఅత్ చేసిరి. ఆ తరువాత ఇలా విన్నవించుకొనిరి. ఓ అబూబకర్ (రజి)! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మిమ్ము నమాజ్ చదువించమని ఆదేశించేవారు. కావున మీరు అల్లాహ్ ఖలీఫా. మా అందరి కన్న నీవే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అత్యంత ప్రీతి పాత్రుడవు. అందుకే మేము నీ బైఅత్ చేయుచున్నాము. హజ్రత్ ఉమర్ (రజి) బైఅత్ చేసిన వెంటనే హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జరాహ్ (రజి) బైఅత్ చేసిరి. ఆ తరువాత అన్సార్‌లో నుండి హజ్రత్ బషీర్ బిన్ సఅద (రజి) క్షణం ఆలస్యం చేయకుండా బైఅత్ చేసినారు. ఆ తరువాత హజ్రత్ జైద్ బిన్ సాబిత్ అన్సారి (రజి) బైఅత్ చేసిరి. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ (రజి) హస్తమును గట్టిగా పట్టుకొని అన్సార్‌లను ఉద్దేశించి ప్రసంగించిరి. వారిని కూడ హజ్రత్ అబూబకర్ (రజి) హస్తముపై బైఅత్ చేయమని ప్రోత్సహించడం జరిగింది. ఫలితముగా అన్సార్‌లు కూడ హజ్రత్ అబూబకర్(రజి) హస్తముపై బైఅత్ చేసిరి. (అల్ కామిల్ ఫిత్తారీఖ్ సంపుటి 2, పుట 193, హదీస్ అస్సఖీఫతు వ ఖిలాఫత్ అబి బకర్ (రజి) వ అర్జావు, ప్రచురణ దారుల్ కుతుబుల& ఇల్మియత్ బెహ్‌రూత్ 2006)(సీరతుల్ హల్బియ, సంపుటి 3, పుట 506, బాబ్ యజ్‌కురు ఫిహి మదత్ మర్జా... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002). ఈ బైఅత్‌యే ఇస్లామీ లెటరేచర్స్‌లో బైఅత్ సఖీఫా మరియు బైఅతే ఖాస్సా పేరుతో ప్రఖ్యాతి గాంచినది. (తారీఖ్ అల్ ఖులఫా అర్రాషిదీన్, ముహమ్మద్ సుహైల్ తఖూష్, పుట 22, 367, ప్రచురణ దారుల్ నఫాయిస్ బెహ్‌రూత్ 2011).

హజ్రత్ అబూ మసూద్ అన్సారి (రజి)ఇట్లు ఉల్లేఖించిరి. ఒకసారి మేము సాద్ బిన్ ఉబాదహ్ (రజి) సభలో యుండగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా వద్దకు వచ్చిరి. హజ్రత్ బషీర్ బిన్ సఅద (రజి) వారి సన్నిదికి చేరుకొని “మీపై దురూద్ పంపాలని అల్లాహ్ తఆలా మమ్ములను ఆదేశించెను. మేము మీపై దురూద్ ఎలా పంపాలి” అని సందేహమడిగిరి. ఉల్లేకుడు ఈ విధముగా తెలిపెను. ఈ ప్రశ్న అడిగిన తర్వాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మౌనముగా యుండిరి. చాలా సమయం వరకు మౌనంగానే యుండిరి. చివరికి మేము హుజూర్(స)ను ఈ ప్రశ్న అడగకుంటే బాగుండునని భావించితిమి. అనంతరం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు పంపగలరని అనిరి.

అల్లాహుమ్మ సల్లె అలా ముహమ్మదిన్ వ అలా ఆలే ముహమ్మదిన్ కమా సల్లయిత అలా ఇబ్రాహీమ వ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలే ముహమ్మదిన్ కమా బారక్త అలా ఆలే ఇబ్రాహీమ ఫిల్ ఆలమీన్ ఇన్నక హమీదుమ్మజీద్.

సలాం ఎలా పంపాలో మీకు తెలిసిన విషయమే.

అల్లాహుమ్మ సల్లె అలా ముహమ్మదిన్ వ అలా ఆలే ముహమ్మద్ వ బారిక్ వ సల్లం ఇన్నక హమీదుమ్మజీద్.

నేను ఇక్కడే ఈ అనుచరుల ప్రస్తావనను ఆపుచున్నాను.


**ప్రవచనములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

**“క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము.” (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

# జుమా ప్రసంగము

అహ్మదియ్య జమాఅత్ సభ్యులు ఫిబ్రవరి 20వ తేదిని ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి దినోత్సవంగా ప్రత్యేకముగా గుర్తుంచుకుంటారు. తమ తమ ప్రాంతాలలో ముస్లేహ్ మౌవూద్ దినోత్సవమును పురస్కరించుకొని సభలను నిర్వహించుకుంటారు. వాస్తవానికి నేను ఈ విషయాన్ని అనేక సందర్భాలలో ప్రస్తావించాను. అయినా కూడ నూతన అహ్మదీయులకు మరియు మన నవయువకులకు తెలియజేయుటకు మరల ప్రస్తావిస్తున్నాను. ముస్లేహ్ మౌవూద్ దినోత్సవం హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ గారి జన్మదినమును పురస్కరించుకొని జరుపబడదు. కేవలం భవిష్యవాణి పూర్తి అయినందు వలనే ఈ సభలను నిర్వహించుకోవడం జరుగుతుంది.

అల్లాహ్ తఆలా అనుగ్రహం, ఉపకారం, శుభముల వలన హజ్రత్ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లంను అవతరింపజేసిన కరుణామయుడైన దైవం ఈ భవదీయుడి దుఆలను ఆమోదించి అంతర్గత, బహిర్గతల శుభములను ప్రపంచమంతట వ్యాపింపజేయునట్టి శుభ ప్రదమైన ఆత్మను పంపుదునని వాగ్దానం చేసెను.

1889వ సం॥ లో భవిష్యవాణి ప్రకారం నేను జన్మించినప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చిహ్నము కోరుకున్నవారు బ్రతికే ఉన్నారు. నేను పెరుగుచున్న కొద్ది అల్లాహ్ తఆలా చిహ్నములు అధిక సంఖ్యలో బహిర్గతం కాసాగాయి. కావున ఈ చిహ్నము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవితంలో ఇస్లాంపై ఆరోపణలు చేయువారు, ఈ చిహ్నమును కోరుకున్న వారు ప్రాణాలతో ఉండగానే తప్పకుండా బహిర్గతం కావలసి యుండెను. కావున బహిర్గతమయ్యెను.

ఇది ఒక సాధారణ ప్రకటన కాదు. నేను తెల్పినట్లుగా వారి 52 సంవత్సరాల ఖిలాపత్ కాలం, అందులోని ప్రతి రోజు ఆ ప్రకటన వైభవాన్ని బహిర్గతం చేస్తుంది. మరల వారిట్లనిరి. ఓనా మిత్రులారా!. నాకు గౌరవం దక్కాలని నేను ఏనాడు కోరుకోలేదు. అల్లాహ్ నాకు తెలియజేయనంత వరకు నేను ఇంకా బ్రతుకుతాననే నమ్మకం నాకులేదు. నా వయస్సు పెరుగాలని నను కోరుకోవడం లేదు. దేవుని అనుగ్రహంపై నాకు నమ్మకం గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఇస్లాం గౌరవ స్థాపనలో మరియు ఇస్లాంను మరల స్థిరపర్చుటలో, క్రైస్తవంను అణిచివేయుటలో నేను గతంలో చేసిన పనులు, రాబోవు కాలంలో చేయబోవు పనులు ఒక గొప్ప స్థానంను కల్గి ఉండుననే నమ్మకం, విశ్వాసం నాకుగలదు.

ఈ పుస్తకాలన్ని కలిపి 225 అవుతాయి. బహుశా అప్పటి వరకు పూర్తిగా సమాచారం ఇవ్వకపోవచ్చును. కాని నేను ముందుగా తెల్పినట్లు మీకు నేడు చాలా సమాచారం అందుబాటులో గలదు.

నమాజుల తర్వాత నేను రెండు పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు చదివిస్తాను. ఒకటి మర్యమ్ ఎలిజబెత్ గారిది. వీరు గౌ॥ మలిక్ ఉమర్ అలీ ఖోఖర్ రయీస్ ముల్తాన్, మాజీ అమీర్ ముల్తాన్ గారి రెండవ సతీమణి. 86 సం॥ల వయసులో ఒక దుర్ఘటనలో మృతి చెందారు. రెండవ జనాజ చిరంజీవి జాహిద్ ఫారిస్ అహ్మద్‌ది, వీరు 12 సం॥ల వయసులో మృతి చెందెను. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 21 ఫిబ్రవరి 2020 ( 21 తబ్లీఘ్ 1399 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

అహ్మదియ్య జమాఅత్ సభ్యులు ఫిబ్రవరి 20వ తేదిని ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి దినోత్సవంగా ప్రత్యేకముగా గుర్తుంచుకుంటారు. తమ తమ ప్రాంతాలలో ముస్లేహ్ మౌవూద్ దినోత్సవమును పురస్కరించుకొని సభలను నిర్వహించుకుంటారు. వాస్తవానికి నేను ఈ విషయాన్ని అనేక సందర్భాలలో ప్రస్తావించాను. అయినా కూడ నూతన అహ్మదీయులకు మరియు మన నవయువకులకు తెలియజేయుటకు మరల ప్రస్తావిస్తున్నాను. ముస్లేహ్ మౌవూద్ దినోత్సవం హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ గారి జన్మదినమును పురస్కరించుకొని జరుపబడదు. కేవలం భవిష్యవాణి పూర్తి అయినందు వలనే ఈ సభలను నిర్వహించుకోవడం జరుగుతుంది. ఇస్లాం వైభవాన్ని చాటి చెప్పుటకు, ఇస్లాం సత్యమును నిరూపించుటకు అల్లాహ్ తఆలా అందించిన దివ్యవాణి ఆధారముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ గారి జననమునకు మూడు సవంత్సరముల క్రితం ఈ భవిష్యవాణిని ప్రకటించారు. ఈ భవిష్యవాణిలో ఇస్లాం సేవకుడిగా ఒక వాగ్దత్త కుమారుని జననం గూర్చి శుభవార్తనివ్వడం జరిగింది. కావున శత్రువులకు ఒక చిహ్నముగా ఈ భవిష్యవాణిని పేర్కొన్నారు. నిన్న ఫిబ్రవరి 20వ తేదికి ఈ భవిష్యవాణి ప్రకటించి 134 సంవత్సరాలు పూర్తి అయినవి. గత వంద సంవత్సరాలకుపైగా ఇది ప్రకాశించు చిహ్నముగా పేరుగాంచినది. మొత్తానికి నేను చెప్పినట్లుగా ఈ భవిష్యవాణి ఆధారముగా జమాఅత్‌లలో సభలు నిర్వహించుకుంటారు. ఈ భవిష్యవాణిలో వాగ్దత్త కుమారుని గూర్చి తెల్పబడిన అనేక విశిష్టతలను గూర్చి సాధ్యమైనంత వరకు సభలలో ప్రసంగిస్తుంటారు. కాని ఈ ఒకటి రెండు గంటల సభలలో భవిష్యవాణిలో పేర్కొనబడిన ప్రత్యేకతలు, దాని ప్రాధాన్యత, అది పూర్తిగావించబడిన విధానమును గూర్చి పూర్తి స్థాయిలో ప్రసంగించడం సాధ్యం కాదు. సభలలో దానిని పూర్తి స్థాయిలో తెలుపలేనప్పుడు ఒక్క జుమా ప్రసంగంలో దాని కోణాలన్నింటిని ప్రస్తావించడం కూడ అసాధ్యమే. అందుకే నేను హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హూ స్వయముగా వివరణాత్మకముగా తెల్పినటు వంటి ఆంశాల నుండి కొన్నింటిని మీ ముందు ప్రస్తావించాలని భావించాను. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ తెలిపినటువంటి అంశాలను చదివినచో, విన్నచో ఒక ప్రత్యేక మాధుర్యం, భావన కల్గును. ఈ భవిష్యవాణి ఏ స్థాయి వైభవం కల్గియున్నదో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వాగ్దత్త కుమారుడి విషయంలో అది ఎంత గొప్పగా పూర్తిగావించబడిందో ఇటువంటి కొన్ని ఆధారాల ద్వారానే మనకు అర్థమవుతుంది.

మొత్తానికి నేను ముందుగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పదాలలోనే భవిష్యవాణిని మరియు దాని వివరణను ప్రస్తావించెదను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ వ్యతిరేకులకు భవిష్యవాణి అంటే ఏమిటో తెలియజేస్తూ ముస్లేహ్ మౌవూద్‌ను గూర్చి తనకు అందిన భవిష్యవాణిని ఈ విధముగా ప్రకటించారు. "సర్వాధికారి, గౌరవోపేతుడు, అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి అయిన అల్లాహ్ (جَلَّ شَانُهُ وَعَزَّ اِسْمُهُ) తన సువార్తవాణి ద్వార నన్ను ఇట్లు సంభోదించెను. నీవు నన్ను యాచించిన విధముగనే నేను నీకొక కరుణా ప్రపూర్ణ సంకేతమును ఇచ్చెదను. కనుక నేను నీ విన్నపములన్నింటిని ఆలకించితిని, నీ దుఆలన్నింటిని నా కరుణా స్వభావంతో ఆమోదించితిని, నీ ఈ ప్రయాణం అనగా హోషియార్‌పూర్ మరియు లుధ్యానా ప్రయాణమును నీ కొరకు శుభకరముగా

చేసితిని. కనుక ఈశ్వరత్వం, దయానుగ్రహం, సామీప్యములతో కూడిన చిహ్నము నీకివ్వబడును. అనుగ్రహం, ఉపకార గుర్తు నీకు ప్రసాదించబడును. జయవిజేయ కృతార్థ భాగ్యము నీకు లభించును. ఓ విజేయుడా, నీకు శాంతి చేకూరు గాకా! అల్లాహ్ ఇట్లు తెలిపెను. జీవితమును కోరువారు మరణ పిడికిలి నుండి విముక్తి పొందెదరు. సమాధులలో అణిగి ఉన్నవారు బయట పడుదురు. అతని ద్వారా ఇస్లాం ధర్మపు గొప్పదనము, అల్లాహ్ వాక్యముల విశిష్టత ప్రజలకు తెలియును. ఫలితముగా సత్య శుభములన్ని వెలువడును. అసత్యం తన సర్వ అశుభములతో పారిపోవును. ఫలితముగా ప్రజలు నేనే సర్వాధికారినని, కోరినది చేయగల సమర్థుడనని గ్రహించెదరు. అనగా అల్లాహ్ సర్వాధి కారుడు, తనకు నచ్చినట్లు చేయును. నేను నీ వెంటే ఉన్నానని వారు నమ్ముదురు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. నేను నీ వెంటే ఉన్నానని వారు నమ్ముదురు. అల్లాహ్ ఉనికిని విశ్వసించని వారికి, మరియు దేవుని ధర్మమును, అతని గ్రంథమును, అతని పావనుడైన సందేశహరుడు ముహమ్మద్ ముస్తఫా (సల్లల్లాహు అలైహి వసల్లం)ను నిరాకరణ, హేళన దృష్టితో చూచు వారికి ఒక స్పష్టమైన సంకేతము లభించును. అపరాధుల దారి బహిర్గతమగును. కనుక నేను నీకు ఒక శుభవార్తనిస్తున్నాను. ముఖ పర్చస్సు, పవిత్రత గల ఒక బాలున్ని నీకు ప్రసాదించెదను. ఒక మేధో మధస్సు గల సేవకుడు (బాలుడు) నీకివ్వబడును. ఆ బాలుడు నీ కణాలతో నీ కుటుంబములో నీ సంతానముగా జన్మించును. అతి సుందరుడు, పావనుడైన బాలుడు మీ అతిథిగా వచ్చును. అతని నామము అన్మవాయిల్, బషీర్ అని గలదు. అతనికి పరిశుద్ధ ఆత్మనివ్వబడును. అతడు మలిన రహితుడు. అతడు దైవ తేజస్సు గలవాడు. ఆకాశము నుండి వచ్చు అతడు శుభకరుడు. అతనికి తోడుగా అనుగ్రహం ఉండును. అతని రాకతోనే అది వచ్చును. అతడు ఆడంబరుడై, వైభవోపేతుడై, సుసంపన్నుడై ఉండును. అతడు ప్రపంచమునకు వచ్చి తన ప్రాణదాత నైజము, పరిశుద్ధాత్మ శుభములతో అనేకులకు రోగముల నుండి స్వస్థత కల్పించును. అతడు దైవోచ్చరుణుడు. ఎందుకనగా దేవుని దయ, అభిమానం అతనిని స్మరణోచ్చ వచనముగా పంపెను. అతడు గొప్ప మేధావి, వివేకవంతుడు. హృదయ గంభీరుడై, బాహ్యాంతర విద్యల ప్రావీణ్యుడై ఉండును. అతడు మూడును నాలుగు చేయును. (దీని అర్థం తెలియలేదని వారు (అలైహిస్సలాం) తెల్పిరి) సోమవారము రోజు అతి శుభప్రదమైన సోమవారమగును. మనస్సు మెచ్చిన కుమారుడు. అందరిని ఆకట్టుకునేవాడు.

مَظْهَرُ الْاَوَّلِ وَالْاٰخِرِ مَظْهَرُ الْحَقِّ وَالْعُلَاءِ كَاَنَّ اللّٰهَ نَزَلَ مِنَ السَّمَاءِ

అతని అవతరణ చాలా శుభ ప్రదమైనదిగా, అల్లాహ్ మహత్యము బహిర్గతమగుటకు కారణమగును. ప్రకాశం వెదజల్లును. అల్లాహ్ తన సమ్మతమైన సువాసనతో అతనికి పరిపూర్ణతను నొసంగెను. మేము అతనిలో మా ఆత్మను వేయుదుము. దేవుని అండ అతనికి ఎల్లప్పుడు ఉండును. అతడు త్వరత్వరగా పెరుగును. బందీల విమోచనమునకు అతడు కారకుడగును. అతని కీర్తి భూమి అంచుల వరకు వ్యాపించును. జాతులు అతనితో శుభములు పొందును. అప్పుడు తమ ఆత్మ బిందువు ఆకాశము వైపునకు తీసుకోబడును. (وَكَانَ اَمْرًا مَّقْضِيًّا).

వాగ్దత్త కుమారుడి వివిధ ప్రత్యేకతలను, అంశాలను తెలియజేయునట్టి భవిష్యవాణి పదాలు ఇవి. అల్లాహ్ తాలాతో సంకేతమును యాచించుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు చేసినటువంటి ఏకాంత ప్రార్థనల వలన అల్లాహ్ తఆలా వారిపై దైవవాణిని అవతరింపజేసెను. నేను దానిని మీ ముందు ఇప్పుడే వివరముగా ప్రస్తావించాను. ఏకాంత ప్రార్థనల చిత్రమును వర్ణించుచూ, అందులో వారు అలైహిస్సలాం చేసిన దుఆలను, వాటి ఆమోదిత ఫలితముగా ముస్లేహ్ మౌవూద్‌ను గూర్చి అవతరించిన దైవవాణిని గూర్చి ప్రస్తావిస్తు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హూ ఇలా తెల్పిరి:

"నేటి నుండి పూర్తిగా 58 సంవత్సరాలకు పూర్వము" వీరు (రజి) ప్రసంగించు నాటికి ఆ భవిష్యవాణికి 58 సంవత్సరములు పూర్తి అయినవి. "దానికి నేటి నుండి 59వ సంవత్సరం ప్రారంభమగుచున్నది. ఫిబ్రవరి 20వ తేది 1886న హుష్యార్ పూర్ అనబడే ఈ నగరంలో" వారు (రజి) ఈ ప్రసంగంను హుష్యార్ పూర్‌లో ఇస్తున్నారు. వారిట్లనిరి. "హొష్యార్ పూర్ అనబడే ఈ నగరంలోని ఈ భవనంలో" వారు (రజి) నిలబడి ఉన్నటువంటి భవనం వైపు సంజ్ఞ చేస్తూ "నా వ్రేలు చూపుతున్నటు వంటి ఈ భవనంలో, ఈ భవనం కూడ ఆ కాలంలో తవీలా అనబడేది. అనగా అది నివాసముండునట్టి గృహము కాదు. అక్కడ మనుషులు నిరంతరంగా ఉండరు. అది ఒక సంపన్నుడి భవనాలలో ఒక భవనం. దానిని కొన్ని సందార్భలలో సేద తీర్చుకోవడం కోసం ఉపయోగించుకోవడం జరుగుతుంది. అప్పుడప్పుడు దానిలో అనుకోకుండ అతిథులకు విడిది చేస్తుంటారు. లేదా సామాగ్రిని దాచుటకు దానిని ఉపయోగిస్తారు. అవసరమొచ్చినప్పుడు అందులో పశువులను కూడ బందిస్తారు. అది ఒక అదనపు భవనం, అదనపు గది." మరల వారు (రజి) ఇట్లనిరి. "ఖాదియాన్‌కు చెందిన ఒక అపరిచిత వ్యక్తి, అతనిని ఖాదియాన్ వాసులే సరిగా గుర్తించరు. ఇస్లాం మరియు ఇస్లాం స్థాపకుల పట్ల ఉన్నటు వంటి ప్రజల వ్యతిరేకతను చూసి, తన ఆరాధ్యదైవంతో ఏకాంతంలో ప్రార్థనలు సల్పుటకు, అతని సహాయ సహకారములను యాచించుటకు వచ్చెను. 40 రోజుల వరకు ప్రజల నుండి దూరంగా ఉంటూ వారు తమ దేవునితో దుఆలు చేసుకొనిరి. 40 రోజుల దుఆల తరువాత వారికి ఒక చిహ్నమివ్వడం జరిగింది. ఆ చిహ్నమేమనగా, నేను నీతో చేసిన వాగ్దానాలను నెరవేర్చడమే గాకుండా నీ పేరును ప్రపంచ నలుమూలల వరకు వ్యాపింప జేయుదును. పైగా ఆ వాగ్దానములను ఎంతో వైభవముగా నెరవేర్చుటకు నేను నీకు ఒక కుమారుడిని ప్రసాదించెదను. అతడు కొన్ని ప్రత్యేక విశిష్టతలను కల్గియుండును. అతడు ఇస్లాంను ప్రపంచ నలుమూలల వరకు వ్యాపింపజేయును. దైవ గ్రంథ వాస్తవాలను ప్రజలందరికి తెలియజేయును. కరుణా మరియు దయానుగ్రహముల చిహ్నమగును. ఇస్లాం వ్యాప్తి కోసం అవసరమైనటు వంటి ధార్మిక, ప్రాపంచిక విద్యలు అతనికి అనుగ్రహించబడును. అదే విధముగా అతనికి అల్లాహ్ తఆలా సుదీర్ఘ వయస్సునిచ్చును. అలా అతడు ప్రపంచ నలుమూలలలో ప్రఖ్యాతి గాంచును." నేడు అహ్మదియ్యా జమాఅత్ ఉన్నటు వంటి దేశాలన్నింటిలో ఈ భవిష్యవాణి వైభవము, వారి గొప్ప కుమారుడి వైభవము ప్రఖ్యాతిగాంచినది. ఈ ప్రకటన ప్రచురించిన సమయంలో ఇదీ ఒక భవిష్యవాణియేనా?, నాకు ఒక కుమారుడు జన్మించునని ఎవరైనా ప్రకటన చేయవచ్చును అని వారి వ్యతిరేకులు ఆరోపించడం ప్రారంభించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి ఆరోపణలకు సమాధానం కూడ ఇచ్చారు. ఈ విషయమును ప్రస్తావిస్తు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ ఇలా తెల్పినారు. "ఈ ప్రకటన ప్రచురించినప్పుడు శత్రువులు నిందారోపణలు చేయడం ప్రారంభించారు. అందుకు 22 మార్చి 1886న వారు (అ) మరొక ప్రకటనను ప్రచురించారు. శత్రువులు ఈ విధముగా ఆరోపణలు చేశారు. నాకు ఒక కుమారుడు జన్మించును అని తెల్పునట్టి భవిష్యవాణిని ఏ విధముగా విశ్వసించాలి? ఆది నుండి ప్రజలకు కుమారులు జన్మించడం లేదా? కుమారుడు జన్మించని వ్యక్తులు ఎక్కడో ఒకరిద్దరు ఉంటారు. లేదా కొందరికి కేవలం అమ్మాయిలే జన్మిస్తారు. సాధారణముగా ప్రజలకు కుమారులు జన్మిస్తుంటారు. అలా జన్మించిన వారిని ఒక ప్రత్యేక చిహ్నముగా ఎవరు కూడ ఎన్నడు ప్రకటించ లేదు. కావున ఒక వేళ మీ ఇంట్లో కూడ ఒక కుమారుడు జన్మించినచో అతని ద్వారా ప్రపంచములో దేవుని ఒక ప్రత్యేక చిహ్నము బహిర్గతమగునని ఏ విధముగా నిరూపితమగును? ప్రజల ఈ ఆరోపణలకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్రాతపూర్వకముగా సమాధానమిస్తూ మార్చి 22 నాటి ప్రకటనలో, ఇది కేవలం భవిష్యవాణియే కాదు, ఇదొక గొప్ప ఆకాశ చిహ్నము. కరుణా ప్రపూర్ణుడు, వైభవోపేతుడైన అల్లాహ్ కరుణా కటాక్ష, దయా స్వభావంలు గల హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్యతను, వైభవమును తెలియజేయుటకు ఈ చిహ్నమును అవతరింపజేసెను అని తెల్పిరి.

మరల ఆ ప్రకటనలోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి:

అల్లాహ్ తఆలా అనుగ్రహం, ఉపకారం, శుభముల వలన హజ్రత్ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లంను అవతరింపజేసిన కరుణామయుడైన దైవం ఈ భవదీయుడి దుఆలను ఆమోదించి అంతర్గత, బహిర్గతల శుభములను ప్రపంచమంతట వ్యాపింపజేయునట్టి శుభ ప్రదమైన ఆత్మను పంపుదునని వాగ్దానం చేసెను. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ మరల

ఇట్లనిరి. విషయమేమనగా, ఒక వేళ వారు తమకు ఒక కుమారుడు జన్మించునని ప్రకటన చేసినను అది కూడ స్వభావరీత్యా ఒక భవిష్యవాణియే అనబడును. ఎందుకనగా ప్రపంచంలో ఒక వంతు జనాభ సంతానరహితముగా ఉంటుంది. సంఖ్యా పరముగా వారు ఎంత తక్కువగా ఉన్నప్పటికి అలాంటి వారు మాత్రం ఉంటారు. మరొక విషయం ఏమిటనగా, వారు ప్రకటన చేసిన సమయానికి వారికి 50 సంవత్సరాల పైబడిన వయస్సు గలదు. 50 సంవత్సరాలు దాటిన తరువాత పిల్లలు జన్మించు పరంపర నిలిచిపోయిన జంటలు ప్రపంచములో వేల సంఖ్యలో ఉన్నాయి. అలా కాకుంగా కొందరు దంపతులకు కేవలం అమ్మాయిలే జన్మిస్తుంటారు. మరి కొందరు దంపతులకు మగ పిల్లలు జన్మించినప్పటికి ఆ పిల్లలు కొన్ని రోజులకే మరణిస్తుంటారు. ఇలాంటి అనుమానాలన్ని ఇక్కడ వ్యక్తమగును. మొదట గుర్తుంచుకోవలసిన విషయమేమనగా కుమారుడే జన్మించునని ప్రకటన చేయు శక్తి ఏ మానవునికి లేదు. అయినా కూడ వారు ఈ బలహీన ఆరోపణలను స్వీకరిస్తూ ఇలా సమాధానమిచ్చారు. కేవలం ఒక కుమారుడు జన్మించునని తెలుపడం భవిష్యవాణి కాదని అంగీకరించినను ఇక్కడ తలెత్తు ప్రశ్నేమిటనగా, కేవలం ఒక కుమారుడు జన్మించునని నేను ఎప్పుడు ప్రకటన చేశాను? నాకు ఒక కుమారుడు మాత్రమే జన్మించునని నేను ఎక్కడ ప్రస్తావించలేదు. దేవుడు నా దుఆలను ఆమోదించి అంతర్గత, బహిర్గతల శుభములను ప్రపంచమంతట వ్యాపింపజేయునట్టి శుభప్రదమైన ఒక ఆత్మను అవతరింపజేయునని వాగ్దానం చేశాడని తెలిపాను. నేను తెల్పినట్లు ఆ వాగ్దత్త కుమారుడు ప్రపంచ నలుమూలలలో ప్రఖ్యాతి గడించాడని నేడు ప్రపంచం అందుకు సాక్ష్యంగా నిస్తున్నది. ఖాదియాన్ నుండి బయట ఏర్పాటు చేయబడిన జమాఅత్‌లు, భారతదేశం బయట ఏర్పడ్డ జమాతులు వారి సత్యమునకు నిదర్శనాలు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ కాలంలో ఎన్నో కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి. వాటి పరంపరయే, వారు ఏర్పాటు చేసిన వ్యవస్థీకరణ పరంపరయే నేటికి కొనసాగుచున్నది. ముస్లేహ్ మౌవూద్ తరువాతి కాలంలో అవతరింతురని కొందరు అభిప్రాయపడుచుండిరి, కొందరు ఆరోపణలు చేయుచుండిరి. వంద సంవత్సరాల తరువాత, రెండు వందల సంవత్సరాల తరువాత, మూడు వందల సంవత్సరాల తరువాత. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిహ్నమును ఎందుకు ఆశించారు? వారి కాలంలోనే ఎందుకు ఆ కుమారుడు జన్మించాలి? ఎందుకు ఆ చిహ్నము పూర్తి కావాలి? అనే విషయాలను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇలా సమాధానమిచ్చిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వారసులలో సుమారు మూడు, నాలుగు వందల సంవత్సరాల తరువాత ముస్లేహ్ మౌవూద్ జన్మింతురని కొందరు అభిప్రాయ పడుచున్నారు. ఇక్కడ కూడ వారసుల ప్రస్తావన గలదు. వారసులలో మూడు నాలుగు వందల సంవత్సరాల తరువాత అవతరించును. ప్రస్తుత కాలంలో వారు అవతరించరు. కాని ఇలాంటి వారు దేవునికి ఎందుకు భయపడరో అర్థం కావడం లేదు. వారు భవిష్యవాణి పదములను ఎందుకు చూడడం లేదు, ఎందుకు అర్థం చేసుకోవడం లేదు. చిహ్నములను ప్రదర్శించు శక్తిని ఇస్లాం కోల్పోయిందని ఒక వైపు ఇస్లాంపై ఆరోపణలు చేస్తున్నారని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్రాస్తున్నారు. ఇస్లాం స్వచ్ఛమైనదే అయినచో చిహ్నములు ప్రదర్శించాలని ఈ క్రమంలోనే పండిత్ లేఖ్రామ్ ఆరోపణలు చేస్తున్నాడు, ఇస్లాం స్వచ్ఛమైనదే అయినచో చిహ్నములు ప్రదర్శించాలని ఇందర్‌మన్ ఆరోపణలు చేస్తున్నాడు. అందుకు వారు (అ) దైవ సన్నిధిలో మొకరిల్లుచూ, ఓ అల్లాహ్! చిహ్నములు ప్రదర్శించుమని కోరువారికి ఇస్లాం పట్ల సదాభిప్రాయమును ఏర్పడుటకు నీవు చిహ్నములను ప్రదర్శించుము, మురాదబాద్‌కు చెందిన ఇందర్ మన్ వంటి వారికి ఇస్లాం పట్ల గౌరవాన్ని కల్గించుమని దుఆ చేసినప్పుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ సన్నిధిలో ఈ విధముగా చేసినపుడు అల్లాహ్ తఆలా వారికి నేటి నుండి మూడు వందల సంవత్సరాలు గడిచిన తరువాత మేము నీకు ఒక కుమారున్ని అనుగ్రహిస్తాము, అతడు ఇస్లాం సత్యతకు నిదర్శకుడగును అని శుభవార్తనిచ్చాడని ఆరోపితులు అనగా ఆరోపణలు చేయువారు మనకు తెలిపినచో ప్రపంచములోని ఏ వ్యక్తి అయినా దీనిని సరైనదిగా భావించునా? ఇది చాలా మూర్ఖత్వ మనబడును. ఇది ఎలా ఉన్నదనగా ఒక వ్యక్తి దాహంతో తల్లడిల్లిపోతుండగా, ఒక వ్యక్తి ఇంటికి వెళ్ళి, మిత్రుడా! నాకు చాలా దాహం వేస్తుంది, దేవుని పేరుపై నాకు కొన్ని మంచి నీళ్ళు ఇవ్వమ ని అడుగగా, ఆ ఇంటి యజమాని అతనితో నీవు భయపడకుము, నేను అమెరికాకు ఉత్తరము వ్రాసాను. అక్కడి నుండి ఈ సంవత్సరము చివరలో అతి ప్రీతికరమైన పానీయం వచ్చును. వచ్చే సంవత్సరము నేను దానిని నీకు ఇచ్చెదను అని సమాధాన మిచ్చునా? ఏ పిచ్చి వాడు కూడ ఇలాంటి మాటలు మాట్లాడ లేదు. ఏ పిచ్చి వాడు కూడ ఇలాంటి సమాధానమును అల్లాహ్ మరియు అతని ప్రవక్తకు అంటగట్టడు. అలా ఇచ్చినచో ఇస్లాం యొక్క దేవుడు ప్రపంచానికి చిహ్నములను చూపించు శక్తిని కల్గి యున్నాడని ఇస్లాంను గూర్చి చేసిన వాగ్దానం అసత్యమైనది, నిరాధారమైనదని ఒక వేళ వారి వాగ్దానం నిజమైనదే అయినచో మాకు చిహ్నములు చూపమని పండిత్ లేఖ్రామ్, మున్షి ఇందర్‌మన్ మురాదాబాద్ మరియు ఖాదియాన్‌కు చెందిన హిందువులు కోరెదరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తఆలా సన్నిదిలో మొకరిల్లుతూ, ఓ అల్లాహ్! నీవు నీ కరుణా ప్రపూర్ణ చిహ్నమును చూపుము, నీవు నీ సర్వశక్తివంతమైన, సామీప్యతతో కూడిన చిహ్నమును నాకు చూపుము అని నేను నిన్ను వేడుకుంటున్నానని విన్నవించుకొనిరి. అలాంటపుడు ఈ చిహ్నము అతి తక్కువ సమయంలో బహిర్గతము కావలెను. అది కూడ ఈ చిహ్నమును చూపించుమని కోరినవారు ప్రాణాలతో ఉన్నప్పుడు బహిర్గతం కావలెను. కావున అలానే జరిగింది. 1889వ సం॥ లో భవిష్యవాణి ప్రకారం నేను జన్మించినప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చిహ్నము కోరుకున్నవారు బ్రతికే ఉన్నారు. నేను పెరుగుచున్న కొద్ది అల్లాహ్ తఆలా చిహ్నములు అధిక సంఖ్యలో బహిర్గతం కాసాగాయి. కావున ఈ చిహ్నము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవితంలో ఇస్లాంపై ఆరోపణలు చేయువారు, ఈ చిహ్నమును కోరుకున్న వారు ప్రాణాలతో ఉండగానే తప్పకుండా బహిర్గతం కావలసి యుండెను. కావున బహిర్గతమయ్యెను. ఇది చాలా ముఖ్యమైన విషయం. ఈ భవిష్యవాణి యొక్క ఉద్దేశం ఏమిటనే విషయం మనకు తెలియాలి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవితంలోనే పూర్తి కావలసిన అవసరం ఏమిటి? అనే విషయాలను నేను సంక్షిప్తముగా మీ ముందు ఇప్పుడు ప్రస్తావించాను. వారి కుమారుడి రూపంలో, అనగా వారి శారీర, రక్త సంబంధిత కుమారుడి రూపంలో, శారీరకంగా వారు (అ) తండ్రి అయినటు వంటి కుమారుడి రూపంలో ఈ చిహ్నము ఎందుకు పూర్తి కావలసి యుండెను అనే విషయాలను గూర్చి ఒక చోట వారు (రజి) ఇలా తెల్పిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం 20 ఫిబ్రవరి 1886 నాటి ప్రకటనలో ఈ విధముగా తెల్పినారు:

"అల్లాహ్ తఆలా నాకు తెలిపిన విషయమేమనగా, ప్రపంచము ముందు ప్రకటించిన ఈ భవిష్యవాణికి చాలా లక్ష్యములు గలవు. ముందుగా ఈ భవిష్యవాణి లక్ష్యమేమనగా, జీవితమును కోరువారు మరణ పిడికిలి నుండి విముక్తి పొందెదరు. సమాధులలో అణిగి ఉన్నవారు బయట పడుదురు. అనగా ఆధ్యాత్మిక పరంగా మరణించినవారి ప్రాణాలు మరల పురుడు పోసుకోవలెను. ఒకవేళ ఈ భవిష్యవాణి 400ల సంవత్సరాల తరువాత పూర్తి కావలసియున్నచో" వారు మిక్కిలి వివరణ తెలుపుచున్నారు. "దాని అర్థం నేను భవిష్యవాణి ఎందుకు చేశాననగా, నేడు జీవితమును కోరువారు నిస్సందేహముగా మరణించవచ్చును. 400ల సంవత్సరాల తరువాత వారికి జీవితాన్ని ప్రసాదించబడును. ఈ వాక్యము వినడానికే హాస్యాస్పదంగా, తప్పుగా ఉన్నది. మరల వారిట్లు తెల్పిరి. ఈ ఏకాంత ప్రార్థన చేయవలసి వచ్చిన అవసరమేమనగా, ఇస్లాంను వ్యతిరేకించువారి జీవితంలోనే అల్లాహ్ తఆలా ఒక చిహ్నమును ప్రదర్శించవలెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిమలను తిరస్కరించువారికి నేడు కూడ అల్లాహ్ తఆలా ఇస్లాం మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సహాయం కొరకు తన చిహ్నములను ప్రదర్శించుననే ఒక తాజా మరియు అద్భుతమైన నిదర్శనం లభించాలి. ఈ భవిష్యవాణి లక్ష్యము, ఉద్దేశమును తెలియజేయునట్టి దైవవాణి పదాలు ఈ విధముగా గలవు.

అల్లాహ్ ఇట్లు తెలిపెను: జీవితమును కోరువారు మరణ పిడికిలి నుండి విముక్తి పొందెదరు. సమాధులలో అణిగి ఉన్నవారు బయటపడుదురు. కావున ఒకవేళ ముస్లేహ్ మౌవూద్ మూడు, నాలుగు వందల సంవత్సరాల తరువాత అవతరించునని భావించేవారి భావనలను సరైనవిగా భావించినచో

పై వాక్యము యొక్క భావము ఈ విధముగా ఉండును. ఈ భవిష్యవాణి మొదటి లక్ష్యమేమనగా, నేడు జీవితమును కోరువారిని చనిపోనివ్వుము, నాలుగు వందల సంవత్సరాల తరువాత వారి వారసులలో కొందరికి జీవితాన్ని ప్రసాదించెదము .అని తెలియ జేయుటకే అని తెల్పినచో ఎవరైన ఈ వాక్యమును ఒప్పుకొందురా?. ఈ భవిష్యవాణి రెండవ లక్ష్యమేమనగా, తద్వారా ఇస్లాం ధర్మపు గొప్పదనము తెలియవచ్చును. మరియు అల్లాహ్ వాక్యముల విశిష్టత ప్రజలపై బహిర్గతమగును. ఈ వాక్యము ద్వారా ఆ కాలంలో ఇస్లాం ధర్మపు గొప్పదనము ప్రజలకు తెలియలేదు. అదే విధముగా అల్లాహ్ వాక్యముల విశిష్టత ఆ కాలం ప్రజలపై బహిర్గతం కాలేదు అని స్పష్టముగా తెలుస్తుంది. కాని ఇక్కడ ఏమని చెప్పుకోవడం జరుగుతుందనగా, ఈ భవిష్యవాణిని అల్లాహ్ తాలా ఎందుకు అవతరింప జేశాడనగా, ఇస్లాం ధర్మపు గొప్పదనము మరియు అల్లాహ్ తాలా వాక్యముల విశిష్టతల నేటి నుండి మూడు వందల సంవత్సరాల తరువాత లేదా నాలుగు వందల సంవత్సరాల తరువాత ఇప్పుడు ఉన్నటు వంటి ప్రజలందరు మరణించిన తరువాత, వారి కుమారులు మరణించిన తరువాత, వారి కుమారుల కుమారులు మరణించిన తరువాత ప్రజలపై బహిర్గతమగును. అప్పుడు పండిత్ లేఖ్రామ్ ఉండడు, మున్షి అందర్ మన్ మురాదాబాద్ ఉండడు, వారి పిల్లలు ఉండరు, వారి పిల్లల పిల్లలు కూడ ఉండరు. అలాంటి సమయంలో ఇస్లాం ధర్మపు గొప్పదనము, అల్లాహ్ వాక్యముల విశిష్టత ప్రజలపై బహిర్గతమగును. ఇలాంటి అర్థాన్ని ఏ వ్యక్తి అయినా అంగీకరించునా?, వారికి ఏమైన బుద్ధి ఉందా? చెప్పండి.

మరల ఈ భవిష్యవాణి యొక్క మూడవ లక్ష్యమును వారు అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఈ విధముగా తెల్పినారు. ఫలితముగా సత్యము తన శుభములన్నింటితో వెలుగొందును, అసత్యం తన సర్వ అశుభములతో పారిపోవును. ఈ వాక్యపు అర్థము కూడ స్పష్టముగా ఉన్నది. సత్యము ఆ కాలంలో బలహీనముగా ఉన్నది, అసత్యము ఆధికత్యను కల్గియున్నది. కావున అల్లాహ్ తాలా కోరునదేమనగా, విజ్ఞాన, వివేక పరంగా ఇస్లాం శత్రువులపై విజయం సాధించవలెను. ఇస్లాం సత్యమైనదని, దానికి భిన్నముగా ఉన్నటువంటి ఇతర ధర్మాలన్ని అసత్యమైనవనే విషయాన్ని ప్రజలు విశ్వసించడం అనివార్యము కావలెను.

ఈ భవిష్యవాణి నాలుగవ లక్ష్యమును ఈ విధముగా తెలియజేయడం జరిగింది. ఫలితముగా ప్రజలు నేనే సర్వాధికారుడినని, కోరినది చేయగల సమర్ధుడనని గ్రహించెదరు. ఇప్పుడు ఇక్కడ ఆలోచించవలసిన విషయమేమనగా, ఒకవేళ మూడు వందల సంవత్సరాల తరువాత లేదా నాలుగు వందల సంవత్సరాల తరువాత ఇస్లాం యొక్క దేవుడు సర్వశక్తివంతుడని అనివార్యముగా విశ్వసించుటకు చిహ్నము ప్రదర్శించునని తెల్పినచో అట్టి స్థితిలో ప్రజలు ఏ విధముగా దేవుడు సర్వశక్తివంతుడని అర్థంచేసుకోగలరు. ఇలాంటి భవిష్యవాణికి లేఖ్రామ్ ఎందుకు ప్రాముఖ్యతనిచ్చును?. ప్రస్తుతం ఇస్లాం ధర్మముపై ఆరోపణలు చేయువారు, రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మహిమలను తిరస్కరించువారు ఇస్లాం ఒక సజీవ ధర్మమని ఏ విధముగా నమ్మగలరు?. మీరు నాలుగు వందల సంవత్సరాల తరువాత దేవుడు సర్వశక్తివంతుడని విశ్వసించెదరని చెప్పినచో వారిపై ఏ విధముగా విజయం సాధించగలము?. నాలుగు వందల సంవత్సరాల తరువాత పూర్తికాబోయే భవిష్యవాణి ద్వారా వారు అల్లాహ్ తాలా సర్వాధికారి అని ఎలా నమ్మగలరు?. నాలుగు వందల సంవత్సరాల తరువాత ఇలా జరుగుతుందని చెప్పే మీ మాటల గారడిని మేము నమ్మబోము, ఇలా ఎవరైన చెప్పగలరు, మన కన్నుల ముందు చిహ్నమును ప్రదర్శించి, ఇస్లాం దైవం సర్వశక్తివంతుడని నిరూపించినప్పుడే మేము నమ్మగలమని వారు సమాధానమిచ్చెదరు. కావున ఈ చిహ్నము కూడ వారి జీవితంలోనే పూర్తికావలసి యుండెను.

ఈ భవిష్యవాణి ఐదవ లక్ష్యమును ఈ విధముగా తెలియజేయడం జరిగింది. ఫలితముగా నేను నీ వెంటే ఉన్నానని వారు నమ్ముదురు. అనగా అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వెంటనే ఉన్నాడని అర్థం. ఒకవేళ ఈ భవిష్యవాణి నాలుగు వందల సంవత్సరాల తరువాత పూర్తి కాబోవుచున్నచో అల్లాహ్ తాలా మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వెంట ఉన్నాడని ఆనాటి ప్రజలు ఏ విధముగా నమ్మగలరు. ఆరవ లక్ష్యము ఈ విధముగా గలదు. అల్లాహ్ ఉనికిని విశ్వసించని వారికి, మరియు దేవుని ధర్మమును, అతని గ్రంథమును, అతని పావనుడైన సందేశహరుడు ముహమ్మద్ ముస్తఫా (సల్లల్లాహు అలైహి వసల్లం)ను నిరాకరణ, హేళన దృష్టితో చూచు వారికి ఒక స్పష్టమైన సంకేతము లభించును. ఈ వాక్యపు అర్థము ఈ విధముగా ఉండును. నా కాలంలో ఇస్లాం ధర్మమును తిరస్కరించువారు అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలము, వారి ముందు నేను ఈ భవిష్యవాణిని చేయుచున్నాను. కావున వారికి ఇస్లాం ధర్మపు సత్యతపై ఒక స్పష్టమైన సంకేతము, అది కూడ నాలుగు వందల సంవత్సరాల తరువాత లభించును. అప్పటికి ప్రస్తుత కాలపు ప్రజలు, వారి పిల్లలు, వారి పిల్లల పిల్లలో నుండి ఎవరు ప్రాణాలతో ఉండరు. ఇది ఏమైన వివేకవంతమైన విషయమేనా?. ఈ భవిష్యవాణి ప్రకటన ఏడవ లక్ష్యమును వారు ఈ విధముగా తెలిపిరి. అపరాదుల దారి బహిర్గతమగును. వారు అసత్యులని తెలియును. నాలుగు వందల సంవత్సరాల తరువాత జన్మించే వారికి గతంలో ఉన్నవారు అబద్ధమాడారు, వారు అపరాదులు అనే విషయం ఏ విధముగా తెలుస్తుంది. కావున ఈ భవిష్యవాణి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సంతానంలోనే పూర్తి కావలసి యుండెను. భవిష్యవాణి పదాలు కూడ అందుకు అనుగుణముగానే ఉన్నాయి. ఆ బాలుడు నీ కణాలతో నీ కుటుంబములో నీ సంతానముగా జనించును. తదుపరి సంతానం నుండి కాదు. మీ కుమారుడిని గూర్చియే గలదు. ఈ భవిష్యవాణి ఎంతో వైభవోపేతముగా పూర్తి అయినది. 52 సంవత్సరాల వరకు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ గారి ఖిలాఫత్ ఒక ప్రకాశవంతమైన ఉజ్వల సంకేతముగా ప్రపంచముపై ప్రాచుర్యం పొందినది. వారి విజ్ఞానం, వివేకతలను పరులు కూడ కొనియాడారు. వాటి వివరణలు జమాఅత్ లెటరేచర్‌లో గలదు. వాటిని ప్రస్తావించినచో చాలా సమయం పట్టును.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని నేను ముస్లేహ్ మౌవూద్ నని ప్రకటించుకొనుచూ, వారు ప్రకటించలేదని వారిపై ఆరోపణలు కూడ చేశారు. 1944వ సంవత్సరంలో వారు ప్రకటించుకున్నారు. ప్రకటన చేయు సమయంలో వారు ఇలా తెల్పిరి. నేను ప్రకటిస్తున్నాను, దేవునిపై ప్రమాణంచేసి నేనే ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణికి నిదర్శనమని ప్రకటిస్తున్నాను. అల్లాహ్ తాలా నన్నే ఆ భవిష్యవాణులకు అనుగుణముగా అవతరింపజేసెను. అవతరించవలసిన ఒక వాగ్దాతను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు తెల్పిరి. నేను మోసం చేస్తున్నానని భావించువారు, లేదా ఈ విషయంలో అబద్ధముమాడుచున్నానని, తప్పుడు ప్రకటనలు చేస్తున్నానని భావించువారు నావద్దకు వచ్చి నాతో ముబాహిలా చేయగలరు. లేదా అల్లాహ్ తాలా శిక్షపై ప్రమాణం చేసి, నేను తప్పుడు ప్రకటనలు చేస్తున్నానని అల్లాహ్ తాలా అతనికి చెప్పినట్లు ప్రకటన చేయాలి. అప్పుడు అల్లాహ్ తాలా స్వయముగా ఆకాశ సంకేతాల ద్వారా సత్యవంతులెవరు?, అసత్యవంతులెవరు? అని తీర్మాణం చేయును. వ్యతిరేకులలో ఎవరు కూడ ఈ పోటికి ముందుకు రాలేదు. జమాఅత్ నుండి వేరైన వారు కూడ ధైర్యం చేయలేకపోయారు. ఒకవేళ వారు తెల్పినచో, ఒకవేళ స్వప్నం నిజమైనదని వారు చెప్పినచో మిస్రిగారు చెప్పినట్లుగా కొందరు మార్గభ్రష్టులైనారు. దాని వాస్తవికతను గూర్చి ఒక వ్యాసంను వ్రాయగలరు. నేను వారి వ్యాసానికి సమాధానమునిచ్చెదను. ఒకవేళ వారు ఈ పోటిలో పాల్గొన్నచో వారు ఎంతగా అవమానించ బడుదురనగా చాలా కాలం వరకు వారు సిగ్గుతో తలదాచుకుందురని నేను నమ్ముచున్నాను. మొత్తానికి అల్లాహ్ తాలా అనుగ్రహం మరియు అతని కృపానుసారం పూర్తి కావాలని ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఆ భవిష్యవాణిని గూర్చి అల్లాహ్ తాలా తన దైవవాణుల, ప్రకటనల ద్వారా నా ఉనికి ద్వారానే ఆ భవిష్యవాణి పూర్తి అయినదని నాకు తెలిపెను. ఇప్పుడు ఇస్లాం శత్రువులపై అల్లాహ్ తాలా ఒక సంపూర్ణ విజయాన్ని ప్రసాదించెను. ఆపై ఇస్లాం స్వచ్ఛమైన ధర్మమని, ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని సత్యప్రవక్తయని, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దేవుని సత్యదూతయని, ఇస్లాంను వ్యతిరేకించువారు అసత్యులని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యవంతుకాదని పలుకేవారు అసత్యుతలని వారిపై స్పష్టపరిచెను. అల్లాహ్

తాలా ఈ గొప్ప భవిష్యవాణి ద్వారా ఇస్లాం మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యతకు ఒక సజీవ నిదర్శనం ప్రజల ముందు ప్రవేశపెట్టినాడు. మరల వారిట్లనిరి. 1886లో నేటి నుండి పూర్తిగా 58 సంవత్సరాలకు ముందు తనకు తొమ్మిది సంవత్సరాలలో ఒక కుమారుడు జన్మించునని, అతడు త్వరత్వరగా పెరుగునని, ప్రపంచ నలుమూలలో ప్రాచుర్యం పొందునని, అతడు ఇస్లాం మరియు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పేరును ప్రపంచంలో వ్యాపింపజేయునని, అతడు అంతర్గత, బహిర్గత విద్యలలో ప్రావీణ్యుడగునని, అతడు అల్లాహ్ మహత్యము బహిర్గతమగుటకు కారణమగునని, అతడు దేవుని ఈశ్వరత్వం, అతని దయానుగ్రహం, అతని సామీప్యములతో కూడిన ఒక చిహ్నమగునని ప్రకటించుకు ఏ వ్యక్తి సహసించును. ఏ మానవుడు కూడ తనవైపు నుండి ఈ సందేశమును ప్రపంచానికి తెలియపర్చలేడు. దేవుడే ఈ సందేశము నిచ్చెను. ఆ దేవుడే ఆ భవిష్యవాణిని పూర్తిచేసెను. హుజూర్ తన గురించి తెల్పుచూ ఇతడు ప్రాణాలతో ఉండునని, సుదీర్ఘ జీవితంను పొందునని డాక్టర్లకే నమ్మకం లేకుండా ఉన్న ఒక వ్యక్తి ద్వారా ఆ భవిష్యవాణిని అల్లాహ్ తాలా పూర్తి చేసెను. అనగా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ గారి బాల్యపు ఆరోగ్యంను చూసి ఇతడు ప్రాణాలతో ఉండునో లేదో అనే అనుమానం డాక్టర్లకే కల్గింది. మొత్తానికి మరల వారు తమను గూర్చి ఇలా తెల్పినారు. బాల్యంలో నా ఆరోగ్యం చాలా ధయనీయంగా ఉండేది. ఒక సమయంలో డాక్టర్ మిర్జా యాకూబ్ భేగ్ గారు నా గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారికి ఈ బాలుడికి క్షయ అంటుకున్నది, కావున ఇతనిని పర్వత ప్రాంతాలకు తీసుకవెళ్ళాలని సూచించిరి. ఫలితముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు నన్ను షిమ్లాకు పంపించారు. కాని నేను అక్కడి వెళ్ళిన తరువాత చాలా చిన్నబోయి కూర్చునేవాడిని. అందుకే త్వరగా తిరిగి వచ్చాను. మొత్తానికి ఒక్కరోజు కూడ ఆరోగ్యం సరిగాలేని వ్యక్తిని అల్లాహ్ తాలా సజీవంగా ఉంచాడు. అతని ద్వారా తన భవిష్యవాణులను పూర్తి చేసుకోవడం కోసం మరియు ఇస్లాం మరియు అహ్మదియ్యత్ సత్యతకు ఒక నిదర్శనాన్ని ప్రజల ముందు ప్రవేశపెట్టుటకే అతనిని సజీవంగా ఉంచాడు. ఆ వ్యక్తికి ప్రాపంచిక విద్యలేవి తెలియవు. అయినా కూడ అల్లాహ్ తాలా తన అనుగ్రహంతో, దేవదూతలను నాకు విద్యాబుద్ధులు నేర్పించడం కోసం పంపినాడు. ఏ మానవుని ఊహకందని పవిత్ర ఖుర్ఆన్ అర్థాలను అతడు నాకు నేర్పించెను. దేవుడు నాకు అనుగ్రహించిన విద్య, నా చాతిలో వెలిచిన ఆధ్యాత్మిక చెలిమ ఊహాగానాలు, అంచనాలతో కూడినవి కావు, అవి ఒక ఖచ్చితమైన, నమ్మకమైన విద్యలు. ఒకవేళ ఈ ప్రపంచములో ఎవరైన దేవుని నుండి పవిత్ర ఖుర్ఆన్ బోధనలు నేర్చుకున్నానని ఎవరైన వాగ్దానం చేసినచో నేను ఎల్లప్పుడు అతనితో పోటి పడుటకు సిద్ధముగా ఉన్నానని ప్రపంచానికి చాలెంజ్ చేస్తున్నాను. ఆ కాలంలో వారు ఇలా చాలెంజ్ చేశారు. మరల వారిట్లనిరి. కాని నాకు తెలిసిన విషయమేమనగా, నేడు ప్రపంచములో కేవలం నాకు తప్ప అల్లాహ్ తాలా మరెవరికి పవిత్ర ఖుర్ఆన్ బోధనలను నేర్పలేదు. అల్లాహ్ తాలా నాకు పవిత్ర ఖుర్ఆన్ బోధనలను నేర్పినాడు. నేటి కాలంలో ప్రపంచానికి పవిత్ర ఖుర్ఆన్ బోధనలను నేర్పుటకు నన్ను ఉపాధ్యాయుడిగా నియమించినాడు. నేను ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు పవిత్ర ఖుర్ఆన్ పేరును ప్రపంచ నలుమూలలో వ్యాపింపజేయుటకు మరియు ఇస్లాంతో పోటి పడు ప్రపంచ అసత్యధర్మాలన్నింటిని శాశ్వతముగా ఓడించుటకు అల్లాహ్ తాలా నన్ను ఎన్నుకొనెను. ప్రపంచం ఎంత ప్రయత్నించినను, తన శక్తి యుక్తులన్నింటిని ఏకం చేసుకున్నను, క్రైస్తవ చక్రవర్తులు, వారి రాజ్యాలు అన్ని కలిసినను, యూరప్ మరియు అమెరికాలు ఏకమైనను, సంపన్న దేశాలన్ని, అగ్రరాజ్యాలన్ని ఏకమై శక్తులను కూడగట్టుకున్నను, వారందరు కలసి నన్ను నా లక్ష్యములో అపజేయుడిని చేయాలని ప్రయత్నించినను వారు నాముందు పరాజెయులగుదురని నేను దేవునిపై ప్రమాణం చేసి చెబుతున్నాను. దేవుడు నా దుఆలు, నా ప్రణాళికల ముందు వారి ఎత్తులను, పన్నాగాలను నామరూపాలు లేకుండా చేయును. చివరికి దేవుడు నా ద్వారాగాని, నా శిష్యుల ద్వారాగాని, నన్ను అనుసరించు వారి ద్వారా గాని ఆ భవిష్యవాణి సత్యతను నిరూపించుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరు వలన లేదా కీర్తి వలన ఇస్లాం గౌరవాన్ని తప్పక నిలబెట్టును. ఇస్లాం ధర్మము తన పూర్తి వైభవముతో ప్రపంచములో స్థిరపడనంత వరకు మరియు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని ప్రపంచీకులు అజేయుడైన ప్రవక్తని విశ్వసించనంత వరకు అతడు ప్రపంచమును వదిలిపెట్టడు.

ఇది ఒక సాధారణ ప్రకటన కాదు. నేను తెల్పినట్లుగా వారి 52 సంవత్సరాల ఖిలాఫత్ కాలం, అందులోని ప్రతి రోజు ఆ ప్రకటన వైభవాన్ని బహిర్గతం చేస్తుంది. మరల వారిట్లనిరి. ఓనా మిత్రులారా!. నాకు గౌరవం దక్కాలని నేను ఏనాడు కోరుకోలేదు. అల్లాహ్ నాకు తెలియజేయనంత వరకు నేను ఇంకా బ్రతుకుతాననే నమ్మకం నాకులేదు. నా వయస్సు పెరుగాలని నను కోరుకోవడం లేదు. దేవుని అనుగ్రహంపై నాకు నమ్మకం గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఇస్లాం గౌరవ స్థాపనలో మరియు ఇస్లాంను మరల స్థిరపర్చుటలో, క్రైస్తవంను అణిచివేయుటలో నేను గతంలో చేసిన పనులు, రాబోవు కాలంలో చేయబోవు పనులు ఒక గొప్ప స్థానంను కల్గి ఉండుననే నమ్మకం, విశ్వాసం నాకుగలదు. షైతాన్ తలను అణగత్రొక్కునట్టి, క్రైస్తవంను నామరూపాలు లేకుండా చేయునట్టి పాదాలలో ఒక పాదం నాది కూడ ఉండును. ఇన్షా అల్లాహ్ అని వారు అనిరి. ఈ సత్యాన్ని నేను ఎంతో స్పష్టముగా ప్రపంచము ముందు ప్రస్తావించుచున్నాను. ఇది భూమ్యాకాశముల దేవుని వాక్కులలోని ఒక వాక్కు. ఈ నిర్ణయం భూమ్యాకాశములకు చెందిన దేవుని నిర్ణయం. ఈ సత్యం తప్పుకోదు, తప్పుకోదు, తప్పుకోదు. ఇస్లాం ప్రపంచంపై విజయం సాధించును. ఇన్షా అల్లాహ్. క్రైస్తవం ప్రపంచంలో కనుమరుగు అవును. నా దాడుల నుండి రక్షించుబడుటకు క్రైస్తవులకు ఎవరు సహకరించరు. దేవుని నా హస్తాల ద్వారా దానికి ఓటమిని ప్రసాదించును. లేదా మరల తల ఎత్తని విధముగా దానిని నా జీవితంలోనే త్రొక్కివేయును. లేదా నేను చల్లిన విత్తనాల వలన మొలకెత్తే వృక్షాల ముందు క్రైస్తవం ఒక మాడిపోయిన చెట్టుల మారిపోవును. ప్రపంచ నలువైపుల ఇస్లాం మరియు అహ్మదీయ్య పతాకము ఎంతో ఉన్నత స్థానములో రెపరెపలాడుచూ కనిపించును. మరల వారిట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముస్లేహ్ మౌవూద్ను గూర్చి చేసిన భవిష్యవాణిని అల్లాహ్ తాలా మీ ముందు పూర్తి చేసిన సందర్భమున నేను మీకొక శుభవార్తనిస్తున్నాను. అదే విధముగా కొన్ని బాధ్యతలను కూడ మీకు అప్పగిస్తున్నాను. ఆ బాధ్యతలను మనం నేడు కూడ నెరవేర్చాలి. నేనే ముస్లేహ్ మౌవూద్ననే నా ప్రకటనను బలపర్చు మీరు మిమ్ములను సంస్కరించుకోవడమే ఆ మొదటి బాధ్యత. ఇస్లాం మరియు అహ్మదియ్య విజయం, సాఫల్యం కొరకు మీ రక్తపు చివరి బొట్టును కూడ చిందించుటకు సిద్దముగా ఉండాలి. నిశ్చయముగా మీరు సంతోషించెదరు. భవిష్యవాణి పూర్తి అయినందుకు ఆనందించాలి. దేవుడు భవిష్యవాణిని పూర్తి చేశాడని ఆనందించవచ్చు. మీకు ఖచ్చితముగా సంతోషం కలగాలని నేను కోరుకుంటున్నాను. ఎందుకనగా మీరు ఆనందించండి, ఆనందంతో ఎగిరి గంతులు వేయండని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వ్రాసారు. నేను మీకు తెల్పినట్లుగా ఈ భవిష్యవాణి తరువాత ఉషోదయమగును. కావున మీరు ఆనందిస్తుండగా నేను ఆపడం లేదు. మీరు ఆనందంతో ఎగిరి గంతులు వేస్తుండగా నేను

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

ఆపను. నిశ్చయముగా మీరు సంతోషాలు జరుపుకోండి. ఆనందంతో పొంగిపొర్లండి. కాని ఆ సంతోషంలో, ఆ ఆనందములో మీరు మీ బాధ్యతలను మర్చిపోకూడదని నేను మీకు గుర్తుచేస్తున్నాను. అల్లాహ్ తాలా నాకు ఒక దివ్యస్వప్నంను చూసెను. అందులో నేను వెగంగా పరుగెత్తుచున్నాను. భూమి మొత్తం నా కాళ్ల క్రింద చుట్టుకుంటుంది. నేను త్వరత్వరగా పెద్దవాడినవుతానని ఆ స్థితిలోనే అల్లాహ్ తాలా నా గురించి దైవవాణిని అవతరింపజెసెను. కావున నేను ఎంతో వడివడిగా, వేగంగా ప్రగతిమైదానంలో దూసుకెళ్ళాలని నాకు రాసిపెట్టి ఉంది. కాని నాతోపాటు మీరు కూడ వేగంగా నడవవలసిన బాధ్యత మీపై కూడ ఉంది. మీ అలసత్వములను వదిలివేయుము. నా అడుగుతో అడుగులు కలుపుతూ, ప్రగతిమైదానంలో పరుగెత్తువారు ధన్యులు. అలసత్వం, నిర్లక్ష్యంతో వడివడిగా అడుగులు వేయనివారిని, మైదానంలో దూసుకెళ్ళకుండా దాంబికుల వలే వెనుకకు నడుచువారిని అల్లాహ్ కరుణించుగాకా! మరల వారిట్లనిరి. ఒకవేళ నీవు ఎదగదలచినచో, నీవు నీ బాధ్యతలను సరిగా అర్థం చేసుకున్నచో అడుగులోఅడుగు వేస్తూ, భుజానికి భుజాన్ని కలుపుతూ నాతో ముందుకు రమ్ము. అలా మనం అవిశ్వాస హృదయాలలో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకమును నాటెదము. అసత్యమును శాశ్వతముగా ప్రపంచము నుండి నామరూపాలు లేకుండా చేద్దాం రండి. ఇన్షా అల్లాహ్. అలాగే జరుగును. భూమ్యాకాశములు తప్పుకొనును గాని దేవుని మాటలు ఎన్నడు పొరబడిపోవు.

మన బాధ్యతలను నెరవేర్చు భాగ్యమును అల్లాహ్ తాలా మనకు కల్పించుగాకా!. కేవలం ముస్లేహ్ మౌవూద్ సభలను నిర్వహించుకోవడమే గాకుండా ఇస్లాం సందేశమును ప్రపంచములో వ్యాపింపజేయు వారలము కావలెను. సభలు నిర్వహించుకున్నామని సంతోషించకుండా నిజాయితిగా వారి లక్ష్యమును నెరవేర్చుటకు ప్రయత్నించవలెను. ఏ లక్ష్యము కొరకు అల్లాహ్ తాలా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అవతరింపజేసెనో ఆ లక్ష్యమును నెరవేర్చువారలము కావలెను. ఇందుకోసం వారు అనేక భవిష్యవాణులను ప్రకటించారు. ఆ భవిష్యవాణులలో ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి కూడ ఒకటి.

వారు (రజి) చేసిన పనులలో ఒక పనిని గూర్చి నేను మీకు సంక్షిప్తముగా తెలియజేస్తాను. భవిష్యవాణి పదాలలో అంతర్గత, బహిర్గత విద్యలలో ప్రావీణ్యుడగును అని గలదు. అట్టి కార్యనిర్వాహణను గూర్చి ఒక దృశ్యాన్ని నేను మీకు చూపిస్తాను. హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అనుహు గారి లెక్చరులు. రచనలు, ఉపన్యాసాలు, పుస్తకాలు మొ॥నవి అన్వారుల్ ఉలూమ్ పేరుతో ప్రచురించారు. అనేక సంపుటిలు ప్రచురించబడ్డాయి. ఉర్దు చదవడం వచ్చిన వారు వాటిని తప్పక చదువాలి. కొన్ని పుస్తకాలను ఆంగ్ల భాషలో కూడ అనువదించారు. ఇప్పటి వరకు అన్వారుల్ ఉలూమ్‌కు చెందిన 26 సంపుటిలు ప్రచురించారు. ఆ 26 సంపుటిలలో పుస్తకాలు, లెక్చరులు, ఉపన్యాసాలు అన్ని కలిపి 670 వరకు గలవు. ఖుత్బాతే మహ్మూద్ పేరుతో ఇప్పటి వరకు 39 సంపుటిలు ప్రచురించారు. వాటిలో 1959వ సంవత్సరము వరకు గల జుమా ప్రసంగాలు ప్రచురించారు. ఈ సంపుటిలలో 2367 జుమా ప్రసంగాలు గలవు. తఫ్సీరే సఘీర్ 1071 పేజీలను కల్గి యున్నది. తఫ్సీరే కబీర్ 10 సంపుటిలలో గలదు. ఇందులో పవిత్ర ఖుర్ఆన్ యొక్క 59 అధ్యాయముల విశ్లేషణ గలదు. తఫ్సీరే కబీర్ యొక్క 10 సంపుటిల మొత్తం పుటలు 5907. ప్రచురించబడని విశ్లేషణ అనగా హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ ఖుర్ఆన్ బోధనలను రీసర్చ్ సేల్ వారు కంపోజింగ్ చేసి ఫజులే ఉమర్ ఫౌండెషన్‌కు అప్పగించారు. అవి కూడ 3094 పుటలను కల్గి ఉన్నది. ఇప్పుడు నేను రీసర్చ్ సేల్ వారిని హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ గారి రచనల నుండి, ప్రసంగాల నుండి ఖుర్ఆన్ విశ్లేషణను జమా చేయమని ఆదేశించాను. వారు ఆ పనిని ప్రారంభించారు. ఇప్పటి వరకు 9000 పుటల విశ్లేషణను జమా చేశారు. ఇంకా ఆ పని కొనసాగుతూనే ఉంది. వారి చేసిన పనిలో ఇదొక చిన్న పరిశీలన. ఈ పరిశీలనను గూర్చి హ్రజత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ తమ ఒక జుమా ప్రసంగంలో ఇలా తెల్పినారు. హ్రజత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ గారి ఆ ఉపదేశమును చదివి వినిపిస్తాను. వారిట్లనిరి. హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ ను గూర్చి అల్లాహ్ తాలా అతడు అంతర్గత, బహిర్గత విద్యలలో ప్రావీణ్యుడగునని తెలిపెను. ఈ విషయంను గూర్చి హ్రజత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ గారిట్లనిరి. నేను చాలా వివరణలను జమా చేశాను. నేను దానిని ఏ ఉద్దేశంతో జమా చేశాననే విషయాన్ని ఒక అంచనా ద్వారా తెలియజేయుదును. అదేమనగా,

హుజూర్ గారి తఫ్సీర్‌లలో ఒకటి తఫ్సీరే కబీర్. అది ఎంతో విచిత్రమైన తఫ్సీర్. ఏ వ్యక్తి అయినా అందులో నుండి ఒక భాగపు తఫ్సీర్‌ను అర్థం చేసుకుంటు చదివినచో ఒకవేళ ప్రపంచంలో ఎవరైన దైవజనుడు జన్మించి కేవలం ఖుర్ఆన్ యొక్క ఈ భాగపు విశ్లేషణను సూచనలతో ప్రచురించినచో ఆ కార్యమే అతనిని ప్రపంచంలో ఒక గొప్ప వ్యక్తిని చేస్తుందని తప్పక అంగీకరించును. కాని అంతటితోనే ఆగలేదు. ఖుర్ఆన్ కరీంపై చాలా పుస్తకాలను వ్రాసారు. నా దృష్టిలో హుజూర్ ఖుర్ఆన్ కరీం తఫ్సీర్‌యే బహుశా 8 నుండి 10వే ల పేజిలలో వ్రాసారు. తఫ్సీరే కబీర్ యొక్క 11 భాగాలు కూడ అందులోనివే.

భాషా ప్రావీణ్యతపై హుజూర్ 10 పుస్తకాలను, సంచికలను రచించారు. ఆధ్యాత్మికత, ఇస్లామీయ సుగుణాలు, ఇస్లామీయ సిద్ధాంతాలపై 31 పుస్తకాలను, సంచికలను రచించారు. జీవిత చరిత్రపై 13 పుస్తకాలు, సంచికలను వ్రాసారు. చరిత్రపై 4 పుస్తకాలు, సంచికలు, ఫిక్హాపై 3 పుస్తకాలు, సంచికలు. భారతదేశ విభజనకు పూర్వము రాజకియాలపై 25 పుస్తకాలు, సంచికలు. విభజన తరువాత పాకిస్తాన్ ఏర్పడిన తరువాత రాజకియాలపై 9 పుస్తకాలు, సంచికలు. కశ్మీర్ రాజకియాలపై 15పుస్తకాలు, సంచికలు. అహ్మదియ్య తహ్‌రీఖ్ ప్రత్యేక సమస్యలపై 99 పుస్తకాలు, సంచికలు వ్రాసారు.

ఈ పుస్తకాలన్ని కలిపి 225 అవుతాయి. బహుశా అప్పటి వరకు పూర్తిగా సమాచారం ఇవ్వకపోవచ్చును. కాని నేను ముందుగా తెల్పినట్లు మీకు నేడు చాలా సమాచారం అందుబాటులో గలదు. మొత్తానికి మరల వారిట్లనిరి. భవిష్యవాణిలో వారు అంతర్గత, బహిర్గత విద్యలలో ప్రావీణ్యుడగును అని గలదు. వారిని పరీక్షించి చూసినచో వారిలో ప్రాపంచిక, ఆధ్యాత్మిక విద్యలు మనకు కనిపించును. ఆశ్చర్యకరమైన విషయమేమనగా వారు (రజి) ఎప్పుడు పుస్తకాన్ని గాని సంచికను గాని రచించినచో ఇంతకన్న మంచిగా మరెవరు వ్రాయలేరని పొడుగేవారు. రాజకీయంగా వారు నాయకత్వం వహించినప్పుడు, రాజకీయంలో నాయకత్వ సలహాలు ఇచ్చినప్పుడు పెద్ద పెద్ద శత్రువులు కూడ వారి అసాధారణమైన సలహాలను అంగీకరించక తప్పలేదు. మొత్తానికి హుజూర్ గారు అంతర్గత, బహిర్గత విద్యలలో ప్రావీణ్యుడగునును గూర్చి ఒక పెద్ద చిట్టానే గలదు. హ్రజత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ గారు ఇలా తెల్పిరి. ఆ వివరణలో వెయ్యి వంతుకూడ నేను ప్రస్తావించలేదు. నేను కేవలం ఒక అంచనాను మీకు తెలియజేశాను.


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609
email: javidashu123@gmail.com

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 26 MAR 2020 Issue No. 13.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

ఇంతటితోనే నేను ముగిస్తున్నాను. వారిపై అల్లాహ్ తాలా వేలాది వేల దయానుగ్రహాలుండును గాకా! అల్లాహ్ తాలా ఎల్లప్పుడు వారి స్థాయిని పెంచుగాకా! మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంగారి ఆ కుమారుడి వలే ఇస్లాం వ్యాప్తి బాధను తమ మనస్సులో కల్గించుకోవలెను. ఇస్లాం సేవకై ఎల్లప్పుడు స్దిదముగా ఉండవలెను. ధార్మిక సేవ చేయువారిలో మనం కూడ పరిగణింపబడవలెను. అంతేగాని హజ్రత్ముస్లేహ్ మౌవూద్ తెల్పినట్లుగా వీరిలో మాత్రం పరిగణించబడకూదు.

మీ సమయంలో ఈ పరంపరకు చెడ్డపేరు రాకూడదు.

ఈ పరంపరకు చెడ్డ పేరు తెచ్చువారము కాకుండా అల్లాహ్ మనలను చూడుగాకా! సేవలో ఇంకా ముందుకు వెళ్ళువారము కావలెను.

నమాజుల తర్వాత నేను రెండు పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు చదివిస్తాను.

ఒకటి మర్యమ్ ఎలిజబెత్ గారిది. వీరు గౌ॥ మలిక్ ఉమర్ అలీ ఖోఖర్ రయీస్ ముల్తాన్, మాజీ అమీర్ ముల్తాన్ గారి రెండవ సతీమణి. 86 సం॥ల వయసులో ఒక దుర్ఘటనలో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు తమ కుమార్తెతో కలిసి లిఫ్ట్లో వుండిరి. అక్కడే దుర్ఘటన సంభవించినది. లిఫ్ట్ చెడిపోవడం వలన వీరి కూతురు కూడ గాయాలపాలై ఆసుపత్రిలో వున్నారు. కాని వీరు తట్టుకోలేక పోయారు. వీరు జర్మన్ దేశస్తురాలు. హమ్బర్గ్లో నివాసముండేవారు. 1934 సం॥లో వీరు జన్మించారు. 1952 సం॥లో వీరు బైఅత్ చేసిరి. అప్పుడు మలిక్ ఉమర్ అలీ ఖోఖర్తో వీరి వివాహము జరిగినది. అనంతరం వీరు పాకిస్తాన్ వలసపోయిరి. భర్త మృతి చెందిన తర్వాత వీరు మరల జర్మన్ వచ్చేశారు. మరల తిరిగి పాకిస్తాన్ వెళ్ళిపోయారు. ప్రతిష్టాత్మకమైన వసియ్యత్ వ్యవస్థలో వీరు చేరారు. నమాజ్, ఉపవాసములను తప్పక పాటించేవారు. నిర్ణీత సమయములో నమాజ్ చదువుటకు వీరు తగిన ఏర్పాట్లు చేసుకునేవారు. ఇందుకు చాలా శ్రద్ధ చూపించేవారు. సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాలలో పవిత్ర ఖుర్ఆన్ క్రమం తప్పకుండా చదివేవారు. క్రమం తప్పకుండా ఉపవాసములుండేవారు. వారి పిల్లలు ఇట్లు తెలిపారు. మా తండ్రితో వీరి వివాహము 1952 సం॥లో జరిగినది. అప్పటి జర్మని జమాఅత్ మురబ్బి గౌ॥ అబ్దుల్లతీఫ్ గారు బైఅత్ చేయించి నికాహ్ చదవించిరి. వివాహము తర్వాత పాకిస్తాన్ వచ్చేసిరి. అనంతరం మా తల్లి గౌ॥ మలిక్ ఉమర్ అలీ గారి మొదటి భార్య హజ్రత్ మీర్ ముహమ్మద్ ఇస్హాఖ్ గారి కుమార్తె సయ్యదహ్ బేగం గారితో కలిసి వుండసాగిరి. ఇలా అందరు కలిసే వుండేవారు. మలిక్ గారి మొదటి భార్య సయ్యదహ్ బేగం గారిని వీరు చాలా గౌరవించేవారు. పాకిస్తాన్ వచ్చి వీరు నమాజ్, పవిత్ర ఖుర్ఆన్ చదవడం మొదలు పెట్టిరి. వారిని చదివించుటకు ఒకరిని నియమిచబడెను. అన్నిటి కంటే మొదలు వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకము ఇస్తాం తత్వజ్ఞానమును చదివిరి. పాకిస్తాన్లో నివాసమున్నందుకు వారికి ఉర్దుతో పాటు సరాయికి భాష కూడ కొంచెం వచ్చేది. మంచిగా అర్థము చేసుకునేవారు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. ఒక కుమారుడు, ఒక కుమార్తె. వీరి వివాహలకు నిర్ణయము తీసుకోవలసిన సమయము వచ్చిన ప్పుడు మీరు ఎక్కడ సముచితముగా భావిస్తారో అక్కడే వీరికి వివాహము కుదుర్చండి అని పెద్ద భార్య సయ్యదహ్ బేగం గారికి బాధ్యత అప్పగించారు. వీరికి ఒక కుమారుడు జన్మించెను. అతని పేరు తారిఖ్ అలీ కాగా కుమార్తె పేరు తాహిరహ్. అల్లాహ్ తఆలా మృతురాలిని కరుణించి, క్షమించుగాక! ఆమె స్థాయి అంతస్తులను పెంచుగాక!

చిరంజీవి జాహిద్ ఫారిస్ అహ్మద్ది రెండవ జనాజ. 12 సం॥ల వయసులో ఇతడు మృతి చెందెను. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. ఇతని తల్లిదండ్రుల పేరు తారిఖ్ నూరి, అత్యతుల్అజీజ్ ఖదీజ. జాహిద్ గారి నానా పేరు ఫారూఖ్ అహ్మద్ ఖాన్. హజ్రత్ నవాబ్ అమ్తుల్ హఫీజ్ బేగం గారి మనుమడు. అనగా అందరి కంటే పెద్ద మనుమడు. వారితో పాటు అతనితో వున్నటువంటి బాలలు చాలా మంది నాకు వ్రాశారు. ఈ బాలుడు అనేక ప్రత్యేక విశిష్టతలు కలిగివుండెను. మంచి స్థిరత్వము కలిగి వుండెను. ఖిలాఫత్ పట్ల ప్రగాఢ అభిమానము కలిగి వుండెను. క్రమం తప్పకుండా ఇతడు నాకు ఉత్తరములు వ్రాసేవాడు. పరీక్షలప్పుడు లేదా ఇతర సందర్భములలో నాకు సదా లేఖ వ్రాసేవాడు. తాను అహ్మదీ అయినందుకు గర్వ పడేవాడు. పాకిస్తాన్లోని పాఠశాలలో తనను తాను అహ్మదీ అని చెప్పుకొనుట చాలా పెద్ద విషయము. ఖుత్బాలను తప్పకుండా వినేవాడు. వఖ్ఫె నౌ పథకములో చేరెను. తరగతులలో కూడ పాల్గొనేవాడు. తన వయసు ప్రకారము వఖ్ఫె నౌ పాఠాలు అన్ని జ్ఞాపకము చేసెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖసీదహ్ కూడ గుర్తు చేస్తుండెను. జమాఅత్ చందాలలో అనగా తహ్రీకె జదీద్, శఖ్ఫె జదీద్లో పాల్గొని క్రమం తప్పకుండా చెల్లించేవాడు. నమాజ్ సెంటర్కు క్రమం తప్పకుండా నమాజ్ సలుపుటకు వెళ్ళేవాడు. బాజామాఅత్ నమాజ్ పట్ల ప్రత్యే శ్రద్ధ కలిగి వుండెను. ఫజర్ నమాజ్ తర్వాత ప్రతి రోజు తిలావత్ అనగా పవిత్ర ఖుర్ఆన్ పఠించేవాడు. ఇతడు చాలా మధరమైన స్వరము కలిగి వుండెనని ఇతని మిత్రులు కూడ వ్రాశారు.

ఏడవ తరగితి విద్యార్థి. ఇంట్లో వున్న జనరేటర్ కాలిపోతుండగా ఇతనికి కూడ అగ్ని అంటుకొని గాయాలపాలయ్యెను. స్వస్థత కలుగుచుండెను. ఆరోగ్యము మెరుగుపడుతుంది, గాయాలు మానిపోతున్నవని వైద్యులు కూడ చెప్పిరి. కాని ఏదో ఇన్ఫెక్షన్ పెరిగి పోయి లేదా మరో కారణముచే ఇతర అవయవములు సైతం ప్రభావితము కావడం మొదలయ్యెను. కావున ఆసుపత్రిలోనే ఈ బాలుడు తుది శ్వాస విడిచెను. అల్లాహ్ తఆలా ఈ అమాయకుడైన బాలున్ని కరుణించుగాక.పిల్లలు ఎలాగూ స్వర్గస్తులే. అల్లాహ్ తఆలా ఇతనికి తన ప్రియుల సాన్నిహిత్యములో స్థానము కల్పించుగాక! ఇతని తల్లే ఇతనిని పోషించెను. జీవితాంతం తండ్రి ఇతనిని పట్టించుకోలేదు. ఎందుకనగా అతడు విడిపోయెను. తల్లి, అమ్మమ్మ, నానా ఇతనిని పోషించిరి. అల్లాహ్ తఆలా వారికి కూడ సహనము, ధైర్యము కల్పించుగాక! వారికి ఎదురైన ఈ ఘోరమైన బాధను భరించుటకు అనుగ్రహించుగాక! ఈ బాలుని అమ్మమ్మ తాహిరహ్ బేగం గారు మర్యమ్ బేగం గారి కుమార్తె. నేనింతకు ముందు చెప్పినట్లు ఆమె కూడ లిఫ్ట్లో ప్రమాదము వలన గాయాలపాలైనారు. ఆసుపత్రిలో వున్నారు. అల్లాహ్ తఆలా వారికి కూడ ఆయురారోగ్యములతో కూడిన జీవితము ప్రసాదించుగాక! వారికి తమ పిల్లల ద్వారా భవిష్యత్తులో ఎల్లప్పుడు ఆనందములు చూపించుగాక! జాహిద్ తల్లి కజిన్ కుమారుడు తారిఖ్ అలీ ఖోఖర్ కుమారుడు ఇట్లు వ్రాసెను. జాహిద్కు ఒక మంచి అలవాటు వుండెను. అనారోగ్యముగా వున్నప్పుడు ఆసుపత్రిలో కూడ అక్కడ నాతో అనుక్షణం నేను నమాజ్ చదివినానా లేదా అని ప్రశ్నించేవాడు. ఎందుకనగా అతను అప్పుడప్పుడు స్పృహ తప్పి పోయేవాడు లేదా నిద్ర మబ్బు వేండేది. ఇంకా చదవ లేదని నేను సమాధానమివ్వగా వెంటనే అలాగే పడుకొని నమాజ్ చదవడం మొదలు పెట్టేవాడు.

నేను తెలిపినట్లు అల్లాహ్ తఆలా అతని స్థాయి అంతస్తులను పెంచుగాక! అతని తల్లి, నానా, అమ్మమ్మకు ఓర్పు, సహనము, ధైర్యము ప్రసాదించుగాక! (ఆమీన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz